The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును.

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD (Dn) WEDNESTDAY 14 6-33

[illegible]

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ జ్యేష్ఠ బ॥ ౭ బుధవారము [illegible] { సంచిక ౧౨

నారీమణుల విద్య

(ఏ. [illegible])

[illegible]

గలదు. టెలిగ్రాఫ్, టెలిఫోను, రైల్వే శాఖలలో మున్నగు శాఖలలోను, ఉపాధ్యాయులు, దైవముగాను, వైద్యశాఖలలోను, లెజిస్లేటివు కౌన్సిలులలోను, విద్యాసంస్థలలోను గౌరవింపబడుచున్నారు. తను పెద్దదియున్నంతవరకే విద్య నభ్యసించుము, శారీర సాధనములను చేయుచు, [illegible] విలువకలిగిన ఆంధ్ర యువతులు గలదని భగవంతుడు [illegible]. ధ్రువము లేని పర్యాకములతో, పతివ్రతలై విద్యనభ్యసించి రాజ్య భారము వహించి, ముఖ్యమైన ఆశ్చర్యకార్యములు చేసిరి. తాను మందిరంజమును, పెంపుడువారు నామె సేవలను ఈగలు కొనియుండిరి. [illegible] లేదు [illegible]. అట్లే [illegible], అనాథ్యాయులు, విధవ మున్నగువారి చరిత్రలను జ్ఞాపకముంచవలెను. స్త్రీవిద్యనందు [illegible], సాహసము, కలుగునో తెలియగలదు.

విద్యా విశారదులు [illegible] రామాయణమును రచించెను. అది ఒకానొకప్పుడు మొట్ట మొదటి [illegible] ప్రశంసింపబడెను. ఈమె రచించిన రామాయణము, వీధిబడులలోని పిల్లలకు నమా చెప్పబడి, గౌరవింపబడిన దనుటకు, స్త్రీల నాయకులు. విద్యావే ప్రకాశించుచున్నట్లు [illegible]. తదనంతరము [illegible], విద్య కావ్యములు రచియింపబడినవి. హైందవ రాజ్యము నిద్ర లో [illegible] ప్రశంసింపబడుచున్నవి. విద్యావంతులే, వారి ప్రియురాలు [illegible]. వారి [illegible] కందివ్య మంతట [illegible]. పరిస్థితి [illegible] వారి వెంట నుండును.

[illegible] కొంచెము [illegible]. వెలుగుచున్నది [illegible] స్త్రీలలో [illegible] ప్రకాశించుచున్నది [illegible] స్త్రీల [illegible] యను ఓటమునిచ్చెను. [illegible]. అామె ఒక ఆరణ్య

ములకు తీసుకొని పోయెను. కొందువ్యాగములు నివారణము చేయుచో [illegible] ఆమెను విద్యా ప్రవీణురాలిగా చేసెను. వారికిద్దరు బిడ్డలు కలిగిరి. వారికివి విద్యనభ్యసింప చేసిరి. పిమ్మట మూడవ పుత్రికయును జన్మించెను. ఇద్దరు కుమార్తెలు, ఒకకుమారుడు, తండ్రిలేని సహాయమువనకూడ తల్లిగారిచే విద్య నభ్యసించుచుండిరి. ఈచిన్నబిడ్డను ఉదయమునే తల్లితోపాటు, విద్య నేర్పునట్లు చేసెను. ఈయన ౧౬ సంవత్సరముల ప్రాయమప్పుడే ఆమెతోపాటు తల్లి, తండ్రి చనిపోయిరి. ఈపోవునను, సోదరమాత్రము మిగిలి అనాథులవలె విలువబడియుండిరి. వారివద్ద తల్లిదండ్రుల [illegible] బ్రాహ్మణులకు పైకమిచ్చుటకుకూడ ఏమియు [illegible], యుద్ధము బ్రాహ్మణులు వీరి ద్దరు వారి [illegible] దానభూమికి [illegible] దహనము చేసి, ఈరూపున [illegible] తినుచు, స్త్రీవిద్యవై విద్య తర ముగ ఉపన్యాసములిచ్చుచు, వారి తలిదండ్రుల యభీష్టమును కొనసాగించుచుండిరి. వారు తినుటకన్నమునకును, కట్టుటకు బట్టకును మిగుల కష్టపడుచు, చిట్ట చివరకు కలకత్తా నగరము నకువచ్చిరి. ఈదకు ఈచిన్నవయస్సురాలగు వారిమూడి యొక్క ఆ గొప్ప నగరములోనున్న పండితులకు తెలిసి, సభగూర్చి ఈమె పాండిత్యమున కచ్చెరువొందిరి. వారి [illegible] ప్రశ్నలకు జవాబులిచ్చుచు, అందరిని ఉల్లసింపజేసిన ఈయువ్వన పండితురాలకు, బహిరంగముగ "భారతి" యను బిరుదము నిచ్చిరి. కొంతవరలో ఉదయమునే జననిదగ్గ నేర్చినవిద్య

[illegible] పండితులందరిలోను [illegible]. [illegible] సంస్కృత విద్యలో మాత్రము గాక, ఆంగ్లేయ విద్యలోను ఆరితేరినదై ఇంగ్లాండు, అమెరికాలకు [illegible] ప్రయాణమును [illegible] విధవల కరణాలయమును స్థాపించి వారికి పలువిద్యల నభ్యసింపజేసి వారిబ్రతుకు వారు బ్రతుకునట్లు [illegible] చేసెను.

ఇట్టి కీర్తిగాంచిన నారీమణులు, అబలలకు పైకెత్తి విద్యనిచ్చి, [illegible], రాజభక్తి, దేశసేవ, భగవద్భక్తిలో నడిపించుటకు [illegible]?

సన్ లైఫు అస్యూరెన్సు కంపెనీ ఆఫ్ కనడా

ప్రజాసేవ యందలి సాహస కథనము

కెనడాలో ౧౮౬౫ లో ఇన్ కార్పొరేటు అయి ౧౮౭౧ లో పని ప్రారంభించినది

౧౯౩౧ లోని అభివృద్ధి	...		౬౦ ఏండ్ల అభివృద్ధి
అమలులోనుండు అస్యూరెన్సులు	...	...	రు. ౮,౩౫,౯౧,౧౫,౨౫
క్రొత్తగా వ్రాయబడిన అస్యూరెన్సులు	...	...	,,౧,౭౭,౬౭,౦౯,౭,౮౦
మొత్తము ఆదాయము	...	...	౫౩,౬౦,౮౮,౯౮౩
మొత్తము వ్యయము	...	...	౩౯,౮౭,౮౫,౭౨౮
పాలసీదార్లకు పేమెంటులు (౧౯౩౧)	...	...	౨౫,౦౯,౬౭,౯౭
ఈ అస్యూరెన్సు ప్రారంభించినది మొదలు పాలసీదార్లకు చేసిన పేమెంట్లు లాభములు		...	౧,౬౫,౭౭,౫౨,౬౬
అధికము, సంభావ్యత, రిజర్వు	...	...	౫,౭౮,౪౧,౩౬౭
మొత్తము అప్పులు (చెల్లించిన కాపిటల్ స్టాకు కలసి...)		...	౧,౬౫,౩౯,౧౧,౬౬౦
ఆస్తులు (౩౧ డిసెంబరు ౧౯౩౧)	...	...	౧,౭౧,౧౯౩,౦౨౭
ఫండ్సు	...	...	౧,౬౩,౩౭,౨౦,౭౭౨
౧౯౩౦ సంవత్సరము [illegible] మొత్తముచే రక్షింపబడినవారి కంపెనీ మున నిర్ణయించెను		...	[illegible] పాలసీదార్లకు డివిడెండుగా అలాటుచేయబడినవి.

[illegible] బొంబాయి కలకత్తా కరాచీ లాహోరు లక్నో మద్రాసు కొలంబో, రంగూనులలో ఆఫీసులుగలవు.

అన్ని జిల్లాలలో సమర్థులగు ఏజంట్లు కావలయును

అన్ని వివరములకు:—

ఎ. కె. హావెవ్
చీఫు ఏజంటు 2095 స్ట్రీటు సికిందరాబాదు

చిత్రమోసపు విచారణ

గులాంజిలానీ అను నతడు హైకోర్టు రుకునులగు నవాబ్ యార్జంగ్ బహదర్, నవాబ్ [illegible] యార్జంగు బహాదర్ గార్లను, దొంగబాబుల తో మోసముంచి డబ్బుతీసికొనుటకు యత్నించినందుకును, మౌల్వీ ఇనాయతుల్లా సా॥ (మొహా తమీమ్ సా॥ కొత్వాలాత్ సర్ఫిఖాస్ గారిని దొంగబాబులతోనే మోసగించి ౧౫ రు. తీసికొన్నందుకును అరెస్టుచేయబడిన వివరములు యిదివరకే ప్రకటింపబడినవి. అతని కేసు విచారణ జూను ౬ వ తేది హాషెమి అలిఖానుగారి [illegible] లో జరిగెను, ప్రాసెక్యూషనువారు కేసు వివరములు చెప్పిరి.

మహాకమన జామతు
అబుకారీముల్కు సర్కారుఆలి
యిష్తెహార్

దీనివల్ల తెలియపాయుటమేమనగా హిందూదు అబుకారీ బల్దా వ సికిందరాబాదు [illegible] మెనకు అత్రాఫ్ బల్దా వ మహబూబునగర్ తాలూకా భోంగీరు వ పల్లి బీపేట రాజంపాల్యట వ మాల్ తుమ్మెగ తాలూకా కామారెడ్డి వ ఎల్లారెడ్డి జిల్లా నిజామాబాదులో మద్రాసుసిస్టము జారీఅయ్యివున్నదికాపున ఏపూన్ల యింకెజాముఅయితె మదరాసుసిస్టముపైన అయినదో వాకవేలి అప్రూరులతో సంబంధము వేయకుండ గీయుటయు విషయముయొక్క మెహలైన మొగుబరిచేసినట్లుఅయితె మొగుబరులకు జరి కావాలలో సగ ముహిస్సా (౧౦౮) రూపాయలవరకు యినాము వలె యివ్వబడును.

అ మొగుబరు దసుఖాస్తు మొగుబరిలో వ్రాసి పేరు మరిన్ని గుంటిపేరు లేకసర్వె నెంబరు వ్రాసి టప్పాజరియాన మొహాతిమిముజిల్లాకు లేక మహాకమా నజామతుకు పంపవలెను. సదరుదరఖాస్తులో యెన్నిరోజులనుంచి గీస్తువున్నది లేకగీయుటము అయ్యివుంటె యెన్నిదినములఅయినది సరాహాతుచేయవలెనది మొగుబరు చేసేవాని పేరు రిహాస్యముగా వుంచబడును. యెవ్వరికిని తెలియ చేయబడదు.

మదదుగారునాజము
అబుకారి.

భగవాలాల్ నారాయణ జీ అత్తరువ్యాపారము
మర్జీకమాన్ హైదరాబాదు

మావద్ద అన్నివిధముల శ్రేష్ఠ స్వదేశీ అత్తరులు తైలములు అగరుబత్తీలు [illegible] మొదలగునవి అమ్మబడును.

సంతోషం సగంబలం

౨౧.

ఒకవూర్లో పంతంగి పాపయ్యలు ఇద్దరు ఉండిరి. ఇద్దరున్నూ జెట్టీలే. ఒకనికి పెండ్లాము పోయినది. రెండవవానికి ఆదే సమయమందు పశువుపోయినది. గురువుగారిభార్య ఓ జార్చుపోయి, పెండ్లాము పోయినవాడినుకొని, పశువు పోయ్యెయిన వానితో ముచ్చటించసాగెను.

„ఓయీ! నీకు కలిగిన నష్టమునకు మాకు చాలావిచారం వేసింది.” అని యామె అనెను.

„అదిఅంత సోక్కలోనిది కాదండీ. అదిఅంత పనికి వచ్చేదికాదు” అని వాడనెను.

„ఆదేమి మాటోయి” అని గురుపత్ని అడిగెను.

„అవునమ్మా! అది పనికిరానిదిగుపలిది. నా స్నేహితుడి కి జాన్ని ఇచ్చి వేయాలెనని చూసానుకాని వాడు వప్పుకోలేదు. రెండ్నాళ్లనుంచి యింకో దానిమీద కన్నువేసి వున్నాను.” అని వాడు వివరించెను.

పాపము గురుభార్య నిర్ఘాంతపడి వెళ్లిపోయెను.

౨౨.

ఒకా కొక నటుడు డాక్టరువద్దకిపోయి తనకుచాలా నీరసంగా వుంటూవున్నదని చెప్పెను.

ఆనటునిడి విషయంఅంతా డాక్టరుకు తెలుసును. కావున ఇట్లనెను:—

„ఇందాశ్చర్యమేమున్నది. రాత్రి సగం అయ్యేవరకు నీవు నాటకశాలను వదలవేసవి. తరువాత క్లబ్బుకుపోయి మధ్యలకాలున్నా, పారోసేవిస్తూ తెల్లవారిందాకా గడుపుతుంటివి. నీవు రేపుంచేయవలసిందేమంటే, నీపని ముగియగానే నేరుగా యింటికిపో. కోర్లు హాయగానే నిద్రపుండిలేచి ఉదయం వూట చక్కగా నడిచిరా.” అని ఉపదేశించెను.

నటుడట్లా చేయుటకు నిశ్చయించుకొనెను.

మరునాటి ఉదయం ఆరుగంటలకేలేచి పుష్పోద్యానం చుట్టుతిరిగి వాడు ఇంటికి చేరబడు పాలవాడు నటుణ్ని చూచి,

„బాబో, దండాలండి, ఇన్నాళ ఎంతెపోయిగా వున్నరండి” అని పలుకరించెను.

౨౩

„అబ్బాయీ! నూరుపుణ్యవు అనగా ఎవరు?”

„మా కేమో తెలువదండి. ఆమె కలకత్తాలో నున్నది.

౨౪.

కంటకు నిరువయిపైళ్ల వేగంతో రైలు పోతూవుండెను. శంకరశాస్త్రి ఒకపెట్టెలో కునికిపాట్లుపడుతూ కూర్చుండికునుండెను. ఇంతలో ఒకడు ప్రక్కపెట్టెలు మీదినుంచి వచ్చి పెట్టెలో ప్రవేశించి మహోగ్రకోపంతో శాస్త్రిగారిని ఒక్కతోపు తోసెను.

„అయ్యా! మీకు నిద్రాభంగం చేసినందుకు క్షమించండి. ముక్కలచీర కట్టుకొని, అద్దాలరవికె తొడుగుకొని, నుదుటిమీద కాని జెవిల్పున కుంకుమబొట్టు పెట్టుకొని, ఎర్రగా, లావుగా, పొట్టిగానున్న ఆడమనిషి, మీ పెండ్లామేనా?” అని వాడడిగెను.

„అవును. ఈగాథరా అంతాయేమిటి? అని శంకరశాస్త్రి గడిగెను.

„గాథరా! గాథరా ఏమనకండె ఆమె ఇప్పుడే రైలులోనుంచి క్రిందపడిపోయింది.”

„అయ్యో! రామా!! ఏమిటోయి అట్లా కొరకు నిలుచున్నవు. లాగవయ్యా, గొలుసు లాగవయ్యా! టిక్కెట్టు ఆమెవద్దనే వున్నదిగా” అని శంకరశాస్త్రి అరిచెను.

౨౫.

అతడు బ్రిటిషు ఇలాకా పోలీసుజవాను. నిజాం రాజ్యములో ఒక గ్రామాధికారిగారి పుట్టుకొట్టుమ్మ ఇంట్లో బసచేసెను. రోజూరోజూ పరీక్షిస్తుంటే వాడుతన యుపయోగంకొరకు తెచ్చిపెట్టుకొన్న వెన్న తగ్గిపోతూవున్నట్లు గ్రహించెను. వాడు ఎక్కువకొన్న కొలది వ్యవహారం అంతకంతకూ పెరుగుచుండెను.

ఒకనాడు బజారుకు పోవటానికి ముందు ఆవెన్నమీద తన పోలీసుకోటు బొత్తాముతో ముద్రలు వేసిపోయెను. తానులేనపుడు ఆముద్రలను చెరగనీయకుండా వెన్న దొంగను పట్టుకోవచ్చునని వాడు తలంచెను.

పుట్టకొట్టమ్మగారి పన్నాగమును కనిపెట్టెను. తనలో తాను నవ్వుకొనుచు కావలసినంత వెన్నను తీసుకొని, తనవద్దనున్న పోలీసుకోటు బొత్తాముతో తిరిగి ముద్రలు వేసియుంచెను.

„అమ్మా! బాగానేవున్నది. కాని నేను నిజాంపోలీసు నౌకారి ఎన్నాళ్లయిందండీ” అని వికటంగా వాడు ఆమెను అడిగెను.

౨౬.

చరిత్ర పాఠము జరుగుతూవున్న సమయంలో „౧౬౨౭ లో ఏమి జరిగినది” అని ఉపాధ్యాయుడడిగెను.

„శివాజి జన్మించినాడు” అని ఒక బాలుడు జవాబు చెప్పెను.

„సరియే. ౧౬౩౭ లో ఏమి జరిగినది?”

చాలాసేపు ఆలోచించి „శివాజికి పది సంవత్సరముల వయస్సండి” అని బాలుడు వివరించెను.

౨౭.

వారిద్దరు తమకుగల సంగీతపాండిత్యానికి మిక్కిలి గర్విస్తూ వుండిరి. నేనుగొప్ప వాడనంటే నేనుగొప్ప వాడనని వారిద్దరు ఎప్పుడు తగవులాడు చుండేవారు. చివరకు వారిద్దరు పందెము వేసికొని ఒకగానశాస్త్ర విశారదునివద్ద తమ పాండిత్యం ప్రకటించి ఆయన యభిప్రాయమునకు బద్ధులగుటకు నిశ్చయించుకొనిరి.

వారు ముగించిన తరువాత అపండితుడు మొదటివానితో „నీయంతపాడుగా పాడేవాణ్ని నేనెన్నడూ చూడలేదు” అని అభిప్రాయమిచ్చెను.

„వహ్వా! వహ్వా! లేవోయి. పందెము పదిరూపాయలు తేవోయి” అని రెండవ వాడరచెను,

అపండితుడు విస్మితుడుగా „ఒకనిమిషమాగవయ్యా! నీవేఅసలు ఎప్పుడు పాడి వేలేదు” అని తనన్యాయమును తెలిపెను.

౨౮.

ఒక డాక్టరు నాయుడుగారు రోగిని పరీక్షిస్తూ „ఏమిటయ్యా నీపాలుకి జొగ్గుకలె నల్లగా ఉన్నది” అనియడిగెను.

„మరే. మరే. కొత్తగా తారువేసిన రోడ్డుమీదనుండి విస్కీసీసా ఒలికి పోసినానండి” అని రోగిజవాబు చెప్పెను

„అ. రరా! ఇప్పుడే పోసినావా? ఎంత విచారకరము! సరేకాని, అరోడ్డుపేరేమో మీ స్వంతముచినావా?” అని డాక్టరు నాయుడుగారడిగెను.

౨౯.

„ఇప్పుడు రైలుదిగిన ఆయనను చూచినారా?” అని దబ్బాలోని యొకడు ఎదుటనున్న శాస్త్రులవారితో అనెను.

శాస్త్రులవారు తలయూపిరి. „మనవి చేస్తానువినండి. ఆయనను నేను ఇరువయిదేండ్లనుండి యెరుగుదును. ఒకచిన్న ఉద్యోగంలో ప్రవేశించి నిలుకడగా సంచరిస్తూవుండేవాడు సుస్వభావయగు బాలికను పెండ్లాడినాడు. కొన్నికాలములోనే సంతానముపడిసి హాయిగాకాలము గడుపుచుండేవాడు ఆయనకు అత్యంత మేధాసంపత్తియు, దూరదృష్టియు, కార్యపరత్వమును గలవు. తరువాత ఒకానొక దుష్టముహూర్తమున వ్యాపార పరమైయు, త్రాగుడుకు వూనినను. ఆయన ఇప్పుడేదేస్థితిలోనున్నాడను కొంటారు?„ అని మొదటివాడనెను.

„సైనలేని త్రాగుబోతు„ అనిశాస్త్రులవారనిరి.

„కాదండి. ఆయన ఇప్పుడు ఎం. ఎల్. సి. అనగా శాసనసభా సభ్యుడూ నారాయా భట్టీయజమానిన్ని„ అని వాడు వివరించెను.

౩౦.

మగడు:—పట్నంలో యివాళ్ల భోగయ్యను కలిశాను. పాపమువాడు చాలా నిరుత్సాహంగా వున్నాడు. చావనీకే తనకుచాలా ఇష్టంగా వున్నదని చెప్పినాడు.

పెండ్లము:—మనయింటికి భోజనానికి పిలువక పోయినారా?

“ఆనందముడు”

రేడియో టెలిఫోను వ్యాప్తి

ఇంగ్లండుకును యిండియాకును మధ్య ఏర్పాటుచబడిన రేడియో టెలిఫోను సర్వీసు కలకత్తా, మదరాసు, నాగపూరు, అకోలా, అమ్రావతి, ఇందూరు, మాధిరాను, మహాబలేశ్వరము ఈ ప్రదేశములకు జూను ౧౫ మొదలుకొని వ్యాపింప జేయబడునని ఇండియా ప్రభుత్వమువారు ప్రకటించినారు.

భయములేని విచిత్రమోసము

దొంగజాబులతో గొప్ప అధికారులను వంచించుట

గులాంజీలానీ అను నొక మనుష్యుడు యువకుడు, ఇప్పుడు హైకోర్టు దఫేదారు, మొహతమీమ్ సా॥ ఖ్వాజా జాత్ సర్ఫరాజు గారిని విచిత్రముగా మోసగించి యున్నాడని జనాబు ఉమర్ బేగ్ సాహెబు (ప్రధాననగర మేజిస్ట్రేటు) గారి కోర్టులో ప్రాసిక్యూషను వారిచే తెల్పబడెను. ఇతడు, నవాబ్ రజా నవాజ్ జంగు బహదరు ఔరంగాబాదు సూబేదారుగారు నవాబు నాజిర్ యార్జంగ్ (ముఖ్య హైకోర్టు) గారికి పంపినట్లు ఒక మోసపుజాబును తెచ్చెను. దానిలో సూబేదారుగారి పక్షమునుండి ఇట్లు మోసపువ్రాత వ్రాయబడి యుండెను. "మౌల్వీ సయ్యద్ అలీ సా॥ గౌరవ మేజిస్ట్రేట్ పెన్షన్ ఔరంగాబాదుగారు మోటరు ఖరీదుచేయుటకు హైదరాబాదు వచ్చుచున్నారు. నేను కూడా వీరివారి ద్వారా కొన్ని మోటారు సామానులు తెప్పించుచున్నాను. ఒకవేళ కొన్ని రూపాయలు తక్కువపడు నెడల దయచేసి మీరు పూర్తి చేయగలరని నేను నమ్మగలను." దీనివెంట గులాంజీలానీ నవాబుగారికి మరియొక చీటీ యిచ్చెను. అది మౌ॥ సయ్యదలీ సా॥ గారి వ్రాతగా ఇట్లు మోసపువ్రాత యుండెను: "నేను మోటరు ఖరీదుచేయుటకు హైదరాబాదు వచ్చినాను. మరియు సూబేదారుగారికి కూడా కొంత సామాను కొనవలసి యున్నది. కాని నూరురూపాయిలు తక్కువపడినవి. సూబేదారుగారు వ్రాసిన ప్రకారము రూపాయలు ఈతని ద్వారా పంపుడు." గులాంజీలానీ సమర్పించిన మోసపుపత్రములు చూచినతరువాత వా॥ నవాబు నాజిర్ యార్ జంగు బహదరుగారు, "నేను సెలవుపై నున్నాను. రేపు హైకోర్టుకు రమ్ము, రూపాయలు ఇచ్చెదనని" చెప్పిరి. నవాబుగారు హైకోర్టుకు రమ్మని చెప్పిన దానిలో గులాంజీలానీ ఏమి గ్రహించెనో గాని, హైకోర్టుకు పోవుటకు బదులు, అతడు నవాబు అక్బర్ యార్ జంగ్ బహద్దరు గారింటికి వెళ్లెను. అచ్చట నవాబుగారికి కూడా సూబేదారు ఔరంగాబాదుగారి పక్షమునుండి మోసపుపత్రములు సమర్పించెను. దానిని నవాబుగారు అనుమానదృష్టితో చూచి, "సూబేదారుగారి సహోదరులగు నవాబు అక్బర్ యార్జంగు బహద్దరుగారు సిద్ధముగ నుండిరి. వారు ఇట్టి చీటీలు యిట్లు వ్రాయుట లేదు. మంచిది రేపు హైకోర్టుకు వచ్చినయెడల నవాబు అక్బర్ యార్ జంగు బహదరుగారిని విచారించి అవసరమున్న పైకము ఇచ్చెద"నని చెప్పిరి. తరువాత గులాంజీలానీ హైకోర్టుకు వెళ్లలేదు. కాని, మౌల్వీ ఇనాయతుల్లా సా॥ (సాబఖ, మొహతమీం పోలీసు) ప్రస్తుతపు మొహతమీం ఖ్వాజా జాత్ సర్ఫరాజు వారింటికి వెళ్లెను. వారికి ఒక మోసపు ఉత్తర మిచ్చెను. దానిలో పదిహేను రూపాయలు వీరు ఇవ్వ యున్నటు వ్రాసియుండెను. మొహతమీం గారు, గులాంజీలానీకి రూపాయలు ఇచ్చివేసిరి. ఇప్పుడు ఈ మోసగాడు తనపనిలో చిక్కుపడియున్నాడు.

కొన్ని దినముల తర్వాత సంగతి యొక్క నిజము తెలియుటచే నవాబు నాజిర్ యార్జంగు బహదరు గారు "కొందరు మనుష్యులు ప్రజలను మోసపుచ్చి డబ్బు వసూలు చేయుచు తిరుగుచున్నా"రని తెలియుచున్నదని కొత్వాలిగారికి వ్రాసి తెల్పిరి. ఇందుపై పోలీసువారు ఈ విషయమున శ్రద్ధవహించి ఖుఫ్యా పోలీసునుండి కొందరు ఆఫీసర్లు ఔరంగాబాదు వెళ్లిరి. అచ్చటి విచారణపై నిజము తేలినదేమన, ఆ కాలము మహాకిమాలోని ఒక నక్షల్ నవీసు గులాంజీలానీ అనువాడు నకలు తీసి అ కాలములోని పుస్తకము లు దొంగిలించుకొని పారిపోయియుండెను. ఇప్పుడు ఔరంగాబాదు పోలీసువారు ఇతనిని అరెస్టుచేసినారు. కొత్వాలీ వారు ఇతనిని తమ స్వాధీనపరచుకొని, హైకోర్టు వకీలు మొహతమీం సా॥ ఖ్వాజా జాత్ సర్ఫరాజుగారిని మోసగించిన నేరముపై కోర్టువారి ఎదుట ఇతనికి చాలాన్ చేసిరి.

(రహబర్)

ప్రభువుకు విధేయులుగ నుండుడు

మ ఘ వ నిజాం ప్రభువుగారి హితేవు

కొన్ని దినములకు పూర్వము ముస్లిము జాగీర్దార్ సాహెబాన్ గార్ల తరగతికి సంబంధించిన కష్టములను, వారికి చెందవలసిన హక్కులను గుఱించి యొక విజ్ఞాపన పత్రమును (మెమొరాండము) సర్ఫెఖాసు ఇలాకాకు సంబంధించిన యున్నతాధికారులకు సమర్పించుకొనిరి. ఈ విజ్ఞాపన పత్రపు సారాంశము బొంబాయిలోని టైమ్సు ఆఫ్ ఇండియా పత్రికలోను, సికింద్రాబాదులోని హైదరాబాదు బుల్లెటిన్ యందును ప్రకటింపబడెను. మహోన్నత వహించిన శ్రీ నిజాం ప్రభువుగారీ పత్రికను అవలోకించినపిమ్మట ఈనెల ౧౪ వ తేదినాడు ఒక ఫర్మానును జారీచేసిరి. ఇది అసాధారణ జరీదాయందు ప్రకటింపబడినది. ఇందు శ్రీ ప్రభువుగారు ఈతరగతి వారికి తమ కర్తవ్యమును తెలిపికొను విచక్షణ యున్నచో, లేక తమ స్వీయశీలమును, క్రియాశక్తిని యుంచికొని హక్కుస్వత్వములను, గర్వమును నగు కార్యమును చేయుచుండెడివారనియు, విజ్ఞాపన పత్రమందు నాదింపబడిన విషయములు గౌరవకరములు కావనియు, ఇందలి వాక్యములు అగౌరవకరములై యున్నవనియు, ఇవి వీరి స్వీయగౌరవమునకును, విజ్ఞాపనమునకును, రాజ ప్రాముఖ్యతకును అయోగ్యములై యున్నవనియు తెలిపి తరువాత శ్రీ ప్రభువుగారు వీరికి హితవుబోధ చేయుచు తమ ఆలోచన చేయక ఇట్టి కార్యమును చేయుచుండు మనస్సు యీ సంస్థానమున స్పష్టియైనదని తలంచుచున్నామనియు, ఇట్టి హక్కుల కోసము సభలలోనా లేక పత్రికలలో యెదురుగుంపులగా వారికి నష్టదాయకమై యుండును. తమ యీ హితవుపై ముందెట్టి సంగతి వారు చేయరని నమ్ముచున్నామనియు, ఒకవేళ తమ న్యాయమైన హక్కులను సంపాదించుకొనదలచిన తమ సమయమును కనిపెట్టి, తమ ప్రభుత్వము విధేయులై యుండిన తాము యథోచితముగ సహాయము చేయగలమనియు, దీనిని ప్రసాదించుట ప్రభావతో యుక్తముపై సాధింపబడినట్టు సమయమనియు నాదించిరి. అంత్యమున రాజుగారు ఇప్పటి తరగతికి చెందియున్న హక్కులు తప్పవేవని తెలిపిరి.

మహాత్ముని తపస్సిద్ధి

మహాత్ముని ఉపవాసదీక్ష జయప్రదముగా ముగిసినందున దేశమునందంతటను భావోద్రేకవారిధి చెలియలికట్ట నతిక్రమించి తరంగ హస్తములతో మిన్నునంటుచున్నట్లు అనేక సంఘములవద్దనుండియు వ్యక్తులవద్దనుండియు వచ్చుచున్న నివేదికలవలన స్పష్టమగుచున్నది. ప్రజలందరును విరామము లేకుండ పనిచేయుటకు కృతనిశ్చయులగుచున్నారు. కాని యీ భావోద్రేకములో నధికభాగము స్థిరముగా నిలచునేమో. ఇది వానపాముల వలె నొక్కసారి పైకి వచ్చి వెంటనే తగ్గిపోవును. ఏమైనను కొంత మేలే.

సంయుక్త రాష్ట్రములలో ఎటువంటివారో పూర్వాచారపరాయణుడైన నొక బ్రాహ్మణుడు కలడు. అతడు గొప్ప పండితుడు. మహాత్ముని ఉపవాసమువలన కలిగిన మాత్రోత్సాహముచే నితడు అదట కొరకనముగా స్త్రీపురుష సహితముగా హరిజనులను దేవాలయములోనికి తెచ్చి దండలు కొల్పి ప్రాయశ్చిత్తముగా స్వయముగా శుభ్రపరచుచు అస్పృశ్యతను దూరముచేయుటకే యిట్టి పనుల మార్గముగ యింత హెచ్చుటలవలన జగ్గారావుముతో కొన్ని లోకన మేర్పడినది" అని ఒకవిలేఖరి వ్రాసెను. హరిజనులకు చాల చిన్నదైనది. ఇట్టి సమయములో సత్యాగ్రహము కల్పించుట వలననే ఎవరో యొకరు ఎవరితో యొకరితో పరచయముండవలయును. అటుకానిచో అస్పృశ్యతా నివారణ దీక్షతోను శ్రద్ధతోను నెరవేర్చుచుండవలయును. లేక

అంతటనుసభలు ఊరేగింపులు అన్నపానములు సహపంక్తిభోజనములు మున్నగునవి జరుగుట కేవలము బాహ్యప్రకటనమే యగును. ఈపని నిరంతరాయముగా కొనసాగగలదని నమ్ముటకు యీవిషయమున కొంతమాత్రమును సహాయకములు కాజాలవు. హరిజన సంఘటనముపై నిప్పుడు పూనుకొనిన సంఘములలో చాలమునిసిపలు సంఘములుగూడ నుండుటవలన మాత్రము కొంత ఆశకలుగుచున్నది. హరిజను లిప్పుడు చాలచోట్ల పశువులుసైతము నివసింప వీలులేని అసహ్యకరములగు ప్రదేశములలో నివసించుచు సర్వవ్యాధులచే బాధపడుచున్నారు. వీరిస్థితిని చక్కబరచుటయును లేక ఉపేక్షించుటయును మునిసిపాలిటీల ఆధీనమందున్నది. అధికముగు బాధ్యతయును అవకాశమునుగూడ మునిసిపాలిటీలకు కలదు. ఇప్పుడు చాల మునిసిపలు సంఘములవారుగూడ తమబాధ్యతను గుర్తించి కార్యోన్ముఖు లగుట చాలసంతసప్రదము.

మధుర (మట్రా) మ్యునిసిపాలిటీవారు చేసినపని

౧. "మట్రాలో వీధులను తుడుచువారు నివసించుచున్న ప్రాంతములలో నిదివరకు చాల వీధిలాంతరుస్తంభములు కలవు. ఇప్పుడు క్రొత్తగా ౧౨ లాంతరు స్తంభములు స్థిరముగా శాంక్షను చేయబడెను.

౨. ఈ ప్రాంతమున ౨౦౦ గాలనులనీరు పట్టునట్టి ఒక్కొక్కటి అయినను నెటువంటి నాలుగు కొళాయిలను కట్టించుటకు ౫౫౦ రూపాయలు శాంక్షను చేయబడెను. మధ్యాహ్నకాలమున పట్టణమునందన్ని కొళాయిలను మూసివేయుదురు. అప్పుడు ఈ నాలుగు కొళాయిలను తెరువబడును. గాన ఉదయమున వీధులలో పనిచేసివచ్చిన హరిజన స్త్రీలును, పురుషులును యీ కొళాయిలవద్ద హాయిగా స్నానములను చేయ వీలగును.

౩. హరిజనులు నివసించు ప్రాంతమున వీధులను తుడుచుటకిదివరకు నెవరును నియమింపబడి యుండలేదు. ఇప్పుడు నెలకు ౬౦ రూపాయల జీతముమీద ౫ గురు నియమింపబడిరి. అప్పటినుండి ఈ ప్రాంతములలోని వీధులు చాల శుభ్రముగా నున్నవి.

౪. వీధులలో తుడిచిన చెత్తను గంపలలో పోసి నెత్తిని పెట్టుకొని యిదివరకు వీరు మోసుకొని పోవుచుండిరి. నిరుడు ౨౫ బళ్లు కొనబడెను. ఈ సంవత్సరము మరి ౨౦ బళ్లను కొనుటకు ౫౦౦ రూపాయలు శాంక్షను చేయబడెను. వీటిని వీరు చేతులతో లాగుకొని పోయెదరు.

౫. ఇదివరకు వీరు తమ సొంతగంపలను తెచ్చుకొనవలసి యుండెను. ఇప్పుడు ౨౫౦ గంపలు శాంక్షను చేయబడెను.

౬. హరిజనులు నివసించు ప్రాంతమున నిరుడు రెండు మరుగుదొడ్లు కట్టించబడెను. ఈసంవత్సరము మరిరెండుకొట్లను కట్టించుటకు ౧౨౦౦ రూపాయలు శాంక్షను చేయబడెను.

౭. మట్రాలో హరిజనులు సామ్ముపంది నివసించుచున్నట్టి పేటయొకటికలదు. ఇదివరకిది చాల అపరిశుభ్రముగాను రోగములకు పుట్టినిల్లయి పట్టణమునకు మహోపద్రవకరముగా నుండెను. అచట ఇటికలతో కాలిబాటను రెండుప్రక్కలను మురికికాల్వలను కట్టించుటకు ౫౦౦ రూపాయలు శాంక్షను చేయబడి పని ప్రారంభింపబడెను. హరిజనులు నివసించుచున్న తక్కిన ప్రాంతములలోగూడ మరియు సరిపడ ఏర్పాటులు చేయబడును.

౮. హరిజనులకొరకు ప్రత్యేకముగా రెండు పాఠశాలా స్థాపనము ... జూలై నెలలో ఇవి తెరువబడును. ఇవి హరిజనుల యొక్క ముఖ్యసేవయున్నవి. మరియొక మునిసిపలు పాఠశాల యిదివరకే యున్నది. మిగతవారితో కలిసి యిరువురు బాలురను కొనసాగించుచున్నారు. ఇతర మునిసిపలు పాఠశాలలలో ౩౦౦౦ మంది సవర్ణ హిందూ విద్యార్థులతో కలిసి ౯౦౦ మంది హరిజన విద్యార్థులు గూడ చదువుచున్నారు. మట్రా మునిసిపాలిటీ హరిజనులకును గూడ ప్రాథమికవిద్యను నిర్బంధము గావించి యున్నారు.

విప్లవాందోళ కోద్యమము

కలకత్తాన్యాయస్థానము "సెషనల్" ప్యాంకోటు సందర్భమున అరెస్టయి, కోయంబత్తూరు జైలులోనున్న ముగ్గురు విచారణ ఖైదీలు, ఇపుడు మానినట్లు తెలియుచున్నది.

జబ్బల్పూరులో జూను ౧౨వ తేదిరాత్రి మరొక సారం కము జరిగినది. ఆవరలు రెవిల్గ్రాఫులలో ఉద్యోగి జె. హెచ్. స్లేడన్ గారు జీతము పుచ్చుకొని యింటికి పోవుచుండగా త్రోవలో ముగ్గురు వారిని అడ్డిరి. ఒకడు కత్తి చూపించెను. తక్కిన యిద్దరు జేబులు తడవి పైకం లాగికొనిరి. అందులను రు. [illegible] లో మాయమైరి. పోలీసులు పరిశోధన చేయుచున్నా ఇప్పటికి అగుపడలేదు. నుర్తయులు చక్కగా వేషం దాల్చి, గడ్డం గీచుకొని, ఉత్తరదేశం వారివలె చూపట్టిరట.

లాహోరు కుట్రకేసు ఖైదీలు ముగ్గురు జూను ౧౧ నాడు కలకత్తా నుండి మద రాసునకు పంపబడిరి. వీరిని ౧౦ నాడు కందిమాను జైలులకు పంపెదరు. రేపు స్టీమరులో నే పంజాబు జైలులో యున్న ఇద్దరు జనరలుగూడ పోవును.

సి. ఐ. డి. వారు మహారాష్ట్ర ప్రెస్సును సోదా చేసి జూనాగరు వారు మహాత్ముని అందలి సామగ్రిని అంతటిని కదలించుకొని పోయిరి. శివాజీ చిత్రముతో కల్యాణపతి పత్రముల సందర్భమున విది జరిగినట్లు తెలియుచున్నది. పోయిన సోమవారం ఈ ప్రెస్సును సోదాచూచి, శివాజీస్థానము, కొన్ని ఇంగ్లీషు పుస్తకముల ప్రతులను తీసుకొని పోయియుండిరి. ఆనోకర్కాత్, దంట పట్నమును, అక్కనిక్కమున్నదేమో పట్టుకొని అరెస్టు చేసిరి. వారి దగ్గర ఒక గాలివాటు పిస్తోలుండెనట.

ఢిల్లీ కుట్రకేసులు మాను కొనినపుడు ప్రేలుడు వస్తువుల క్రింద బి. పి. సైగల్, బాబురామగుప్త, వాత్స్యాయన అను మువ్వురు యువకులపై ప్రేలుడు వస్తువుల చట్టము ౪. ౫. ౬ సెక్షనుల క్రింద కేసు పెట్టియుండిరి. ప్రాసిక్యూషను వారము జూను ౧౦ నాడు ముగిసెను. బి. పి. సైగల్, వాత్స్యాయనగార్లపై ప్రేలుడు వస్తువుల చట్టము ౪ (౨) క్రిందను బాబురాం గుప్తగార్లపై సెక్షను ౬ క్రిందను చార్జీలు పెట్టబడెను. జూలై ౧౭వ తేదిలోపల డిఫెన్సు సాక్షులపేర్లు దాఖలు చేయవలెను.

పారిపోయినవారికై వెదకుట

జూను ౧౦ వ తేదినాడు బరిశాలు పోలీసులు చిక్కక తిరుగుచున్న విప్లవాందోళకులను పట్టుకొనుటకై లైసెన్సులేని ఆయుధములను ఉంచు సామాను వశము చేసికొనుటకును పట్టణమునందు చాలా ప్రదేశములను వెదకిరి. అయినను ఎవరు గాని అరెస్టు చేయ బడలేదు.

లంక పైరు వర్తకము తగ్గించినది కాంగ్రెసు

'టైమ్సు' అభిప్రాయము

'టైమ్సు' పత్రికలో హిందూదేశములోని లంక పైరు వర్తకముపై ప్రత్యేక వ్యాస మొకటి వెలువడెను. ఈ వర్తకము తగ్గుటకు కాంగ్రెసు బహిష్కారమే కారణమని ఆ వ్యాసమందు ప్రకటింపబడెను.

హైందవ రాజకీయ యత్నములు కుదరిగించుకొనుటకు మరి యీ బహిష్కారము మొకటికి నమ్మునని యీ వ్యాసకర్త పేర్కొనియుండును యింక్లిండ విధముగా తన యభిప్రాయమును వెల్లడించెను.

"వికాసముచేత పైరు హిందూ దేశమునకు శ్వేతపత్రము నమకరించి సాప్యారణముల ప్రచారించవలె పక్షమున లంక పైరు వర్తకము యింకా క్షీణించునని అనుభవము గలవారు తెలియుచున్నది. దూది వర్తకములో ముఖ్యమైన అంతరాయములు రెండుగలవు. మొదటిది జపాను పోటీ, రెండవది హిందూదేశ దూది పరిశ్రమ పెంపొందించబడు చుండుట. హైందవ బ్రిటిషు జపాను ఒడంబడిక వలన జపానుపోటీ తొలగించుటకు వీలుకలుగును. హిందూదేశమునకును, ఇంగ్లాండు దేశమునకును పరస్పర సఖ్యత చేకూరక రాజకీయ పంక్తి ప్రబలిన పక్షమున యీ రెండవ అంతరాయము తొలగక మరియెన్నఁవ చిక్కును కల్గించును." (హిందు)

మేజోళ్ల వ్యాపారుల మొఱ

వర్తకభర్తృముువారి సమాధానము

జపానునుండి యిండియాకు వచ్చు నూలు సరకులపై సుంకము హెచ్చింపబడిన వెంటనే జపానువారి మేజోళ్ళు మొదలగునటువంటి సరకులపై సుంకములను వీల హెచ్చింపరాదు అని యిండియాలో వ్యాపారముతో సంబంధించినవారు గోల చేసిరి. అందుకు ఇండియా ప్రభుత్వమువారు ఒక కమ్యూనికద్వారా సమాధానము ప్రకటించినారు. బ్రిటిషు వారికై తయారు చేయబడిన సరకులపై జూను ౭ వ తేదివారి నోటిఫికేషను చే సుంకములు హెచ్చింపబడెను. ఇది ఇండియను టారిఫ్ అక్టు సెక్షను ౩ (౫) వలన గవర్నరు జనరలు ఇన్‌కౌన్సిలువారికి సంగబడిన అధికారములను బట్టి చేయబడినది. అయితే అక్టును ఏర్పరచిన షరతులలో ముఖ్యమైనదొకటి గలదు. అదేమనగా మొదట ఒడంబడిక ప్రకారము సుంకములు విధింప వల్లములగు వస్తువులకే అక్టును వర్తించును. కొటన్ ప్రెస్సులు యిండస్ట్రీ(రక్షణ)ము, అక్టు ౧౯౩౦ మేజోళ్లు మొదలైనటువంటి సరకులకు రక్షణ సుంకములను విధింపలేదు. ఆ సరకులపై పన్నులు వేయబడు సుంకము [illegible] జపానుమను [illegible] విధింపబడి [illegible] రక్షణ చట్టము [illegible]



నీకు మంచి అందమైన వెంట్రుకలు

వెంట్రుకలు యింపొకరకముగా ఉండిన బాగుండును అని కోరిక అనుకొనవలసిన పని లేదు. ఎందుకనగా, వాటి విషయమై నీ తాలూక అత్యంత యుమను [illegible] శ్రీలిం తిలవనూనె నీకేమి చేయుగలదో పరీక్షించుము. అది వాటిని మరింత రెట్టింపు [illegible] మని [illegible] శ్రీలిం తిలసూనె వెంట్రుకలకు అందమునిచ్చు అద్భుతమైన ద్రవము. వెంట్రుకలను పోషించి, వానిని దృఢముగను ఆరోగ్యవంతముగను చేసి, వాటి స్వభావ [illegible] వెంట్రుకలు [illegible] నిల్వటలో [illegible] లేదు. మరియు అది తప్పక [illegible] ఒకసారి [illegible] ప్రయత్నించుము.

తయారు చేయువారు:—

ఇ. యన్. పటన్వాలా

182/84 అబ్దుల్‌రహ్మాన్ వీధి, బొంబాయి ౩

భీమా చేయుట ప్రతిమానవునికిని

గౌడా ఇన్ష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(ఇండియన్ కంపెనీ ఆక్టు క్రిందను మరియు ప్రావిడెంటు సొసైటి అక్టుక్రిందను రిజిస్టరు) సామాన్య ఆదాయములుగలవారు భీమా చేయుటకు ప్రత్యేకముగా తయారుచేయబడ్డ టేబిల్ [illegible] పద్ధతులు చాలా అనుకూలముగా ఉండును. [illegible] పాలసీ రాసుకొని చేరుడు. [illegible] వివరములకు రూల్సుకు హెడ్ ఆఫీసుకుగాని లేక క్రింది కచేరికి వ్రాయుడు.

మోకా భీమా రాష్ట్ర స్పెషల్ ఏజెంటే
[illegible] బిల్డింగ్సు, [illegible] దగ్గర,


ప్రకటన

మా పత్రికకు క్రింద తెలిపిన స్థలములలో విలేఖకులు కావలెను:—

మహబూబునగరు	గద్వాల
వరంగల్లు	అమరచింత
కరీంనగరము	వనపర్తి
మెదకు	కొల్లాపురము

వివరములకు వ్రాసి కనుగొనుడు.

పంపాదకుడు



గోకినేపల్లి గ్రంథాలయము.

గోకినేపల్లి గ్రంథాలయ స్థాపనము ఒక నేరముగా [illegible] అనుమానింపబడినది. దాని కార్య నిర్వాహకులలో [illegible] యొకటి [illegible] చేయ బడెను. ఈ మొకద్దమా [illegible] తెలిసికొ [illegible] యనిస నిజాం రాష్ట్రీయు లందరు ను కుతూహలు పడుచుందురు. ఏలనగా గ్రంథాలయమును స్థాపించిన [illegible] దానిని నేరము గా అనుమానించి [illegible] ఇటీవల [illegible] నున్నది.

ను. గ్రంథాలయములు ప్రజాభివృద్ధికి ఎక్కువగా తోడ్పడుచున్నవి. ప్రతినాగరిక దేశమందును ఈ యుద్యమము విశేషముగ ప్రోత్సహింపబడుచు న్నది. అట్టి యుద్యమమునకు అంతరాయములే కుండవలెనని ప్రభుత్వమువారు గోరుచో అసలు గ్రంథాలయ స్థాపనము నేరముగాదని స్పష్టము చేయుట అవసరము.

ఈ సందర్భమున బొంబాయి ప్రభుత్వావార్తాశాఖా డైరెక్టరు మహాత్ముని కుమారుడగు కాంతిలాలు హరిలాలు గాంధిగారి అరెస్టువిషయమున గావించిన ప్రకటనను మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారి వార్తాశాఖవారు గమనింపవలసి యున్నది. శాసనోల్లంఘనోద్యమమును విరమింపవలసినదిగ తెలుగు కరపత్రములను కొన్నింటిని జోడులలో పంచిపెట్టినందుకై కాంతిలాలుగారును మరి నల్గురితోకూడ అరెస్టు చేయబడినట్లు వార్తాపత్రికలలో తెలుపబడియుండ బొంబాయి ప్రభుత్వ వార్తాశాఖవారు నిజము తెల్పుటకై ప్రకటన గావించిరి. అందునేమను శాసనోల్లంఘనము మానవలసినదిగ కరపత్రముల బంచుట కాదనియు, అరెస్టుకుముందు అనల్గురును పన్నులు కట్టకూడదనియు, బ్రిటిషు సరకుల బహిష్కరింపవలసిన దనియు ఇత్యాదికమైన ప్రచారము గావించి, సెక్యూరిటీ కట్టుమని ప్రభుత్వమువారు కోరినను నిరాకరించుటచే వారు అరెస్టుచేయబడి రనియు స్పష్టముచేయబడెను. అదేవిధముగ మ. ఘ. వ. నిజాంప్రభుత్వ వార్తాశాఖవారును గోకినేపల్లి గ్రంథాలయ విషయమున యథార్థవిషయమును ప్రజలందరికి తెలియునట్లు ప్రకటన నిచ్చెదరు గాక!

సికింద్రాబాదు, హైదరాబాదు

సికింద్రాబాదులో ప్రజాహితమును గూర్చి [illegible] తోడ్పడు సభలు, ఉపన్యాసము [illegible] కేంద్రముగా ఒక జీవకళ [illegible] [illegible] మహాత్ముని [illegible] [illegible] సమయమున నేమి, ప్రజలు [illegible] దేవుని పూజించుటయు, [illegible], సభలేర్పరచి అప్పు [illegible] బోధించు ఉప [illegible] జరిగినట్లు వార్తలువచ్చి [illegible] శ్రీయు [illegible] హము పిట్టివిమ ఉపన్యాసములు [illegible] లో ఇట్టిదే [illegible] ప్రత్యేకత [illegible] సరమనిగా [illegible]

[illegible] మము

మైసూరు ప్రభుత్వము [illegible] ఆర్థిక స్థితి

జూను ౧౬ వ తేదినాడు మైసూరు సంస్థానముయొక్క శాసనసభ సమావేశ పరుపబడిన ప్పుడు ప్రస్తుతము మిర్జా ఇస్మాయిలుగారి తావులో దివానుగా పనిచేయుచున్న క్రిష్ణరావుగారు ప్రభుత్వమువారి ఆదాయ వ్యయస్థితిని వివరించిరి. రాబోవు సంవత్సరమునకు ౩౮౭౩౪ లక్షలరూపాయల ఆదాయము అంచనా వేయబడినది. మైసూరుసంస్థానమునకు [illegible] వ్యయమునకై అవసరమగునంత ధనము సుంకములు మొదలగు [illegible] వలన వసూలు చేయబడుచుండ సంవత్సరమునకు [illegible] లక్షల రూపాయలను [illegible] కష్టముగా దీసికొనుట అన్యాయమని దివానుగారు చెప్పిరి. అసలు మైసూరు ప్రభుత్వమునకు చాల అవసరమగు పనులకే డబ్బు [illegible] యీకష్టము దుర్భరమనిరి. సంస్థానము [illegible] తీర్పవలసిన అప్పు ౭౬౬౭ లక్షల రూపాయలు. ఇందుకుగాను సంస్థానమునకు సింకింగుఫండులో [illegible] లక్షలరూపాయలున్నవి. మిగత ౩౮౭౩ లక్షల రూపాయలకుగాను [illegible] సర్వావట్లు, పీటికొల్లల [illegible] —పెట్టబడిగ [illegible] అంతకంటె [illegible] యున్నది. అప్పుచేసినది [illegible]; వచ్చుఫలితము కంటె చేయబడిన అప్పు అధికముగాదు. అప్పులన్నియు ఫలితముగల పెట్టుబడులకే చేయబడియుండిన వగుటచే అప్పులు తీర్చుటకు సింకింగు ఫండు ఉండవలసినదని [illegible] లేకపోయినను మైసూరు ప్రభుత్వమువా [illegible] ముందు జాగ్రత్తపడవలెనను తలంపుతో [illegible] కూడబెట్టుచునే యున్నారు.

ఉన్నతశాసనసభకు స్త్రీసభ్యులు

మైసూరు [illegible] సభ శాసనముగా ప్రతి [illegible] తీర్మానము [illegible]. సదరుతీర్మానము [illegible] ఉన్నతశాసనసభకు [illegible] స్త్రీ [illegible] నియమింపబడవలసిన [illegible] ప్రభుత్వమువారు ఈ తీర్మానము అచరణకు [illegible] ప్రశంసనీయమైనదనియు [illegible] ఆవిషయము విచారించెద [illegible] చెప్పిరి.

వెనుకటి నైజాముగారి మంత్రి

శేషుశాస్త్రి

అలిఘరు జూను, ౨౦—

వెనుకటి [illegible] ఉపాధ్యాయులైన శేషుశాస్త్రి [illegible] [illegible] [illegible] పనిచేసిరి. [illegible] మరణించిరి. [illegible] చెప్పిరి. [illegible] జరుపబడెను.

వివిధవార్తలు

దొంగ పోలీసులు

కలకత్తా జూను ౨:—

కలకత్తాలోని ఆస్పత్రి రోడ్డువద్ద విక్టోరియా రీలో ర్యాసము వద్ద రాత్రి వేళలందు విహారార్థముగా వచ్చెడి స్త్రీ పురుషులు తమ మోటారుకార్లను అచట నిలిపి యుంచెదరు. కాని అచట మోటర్లను నిలిపియుంచరాదని బెదరించి కొందరు మోసగాండ్రు పోలీసు దుస్తులతో వచ్చి జనులను బెదరించి లంచమును వసూలు చేసుకొనుచుండిరి. ఈసంగతి పోలీసువారికి తెలిసినది. ఇద్దరు పోలీసు ఉద్యోగులు భార్యాభర్తల వేషము వేసుకొని ఒకరాత్రి మోటారులో అచటికి వెళ్లిరి. ఖాకీడ్రెస్‌గల ఒకడు అచటకువచ్చి వారిని బెదరించెను. కాని ఆపోలీసు ఉద్యోగి, అతనికొక రు ౧౦/ల నోటును ఇచ్చెను. అంతట ఆదొంగ పోలీసు అనుమానపడి అతనిని చూచి నిజమైన పోలీసు అధికారియని గుర్తించి బైస్కిలుమీద పారిపోయెను. పోలీసువారు వెంటాడిరి. కాని అతడు వెనుదిరిగి ౫ పాట్లు రివాల్వరు పేల్చెను. రివాల్వరును పొదలలో పారవైచెను. తుట్టతుదకు అతడు అరెస్టుచేయబడెను. అతనియిల్లు సోదా చేయబడెను. కొన్ని పుస్తకములు దొరికెను.

పడుచు భార్య వయసు మగడు

ఖూనీ జరుగుట

లాహోరు, మే ౩౧:—

రామ్‌చంద్ అనే అతడు రోటక్ జిల్లా నివాసి. వడివయసువాడు. చన్నూఅనే ౧౫ ఏండ్ల బాలికను పెండ్లాడెను. పెండ్లి అయినప్పటినుండి హరిద్వార్ అనే అతడు పిల్లమీద కన్నువేసియుండెను. రామ్‌చంద్ యింట్లో అతడు అద్దెకు నివసించెను. అపిల్లతో యిలాకాపడెను. రామ్‌చంద్‌కు ఒకరోజున కడుపునొప్పి వచ్చెను. ఏదైనామందు యిమ్మని హరిద్వారు అడిగెను. అతడొక తెల్లనిపొడిని యిచ్చెను. అది పాషాణ భస్మమట. అతడు చనిపోయెను. అతనిని ఖూని చేసినందుకై హరిద్వారుకు ఉరిశిక్ష యును, చన్నూ అనే ౧౫ ఏండ్ల పిల్లకు ద్వీపాంతరవాస శిక్షయును జిల్లా కోర్టులో విధింపబడెను. కాని తగినంత సాక్ష్యము లేదని లాహోరు హైకోర్టువారు అపిల్లను విడుదలచేసిరి. హరిద్వారుకు ౧౦ సంవత్సరముల శిక్షను మాత్రము విధించిరి.

(ఆ. ప్రె.)

రిక్షా కూలీలుగా పనిచేయు బి. ఏ. లు

కోర్టులో తెలుపబడిన విషయములు

కలకత్తా, జూను ౫:—

సతీశ చంద్రరాయి అనుపేరి యువకుడు బి. ఏ. పరీక్షలో కృతార్థుడయ్యెను. కాని ఉద్యోగము దొరకక ఇతడును మరిముగ్గురు బి. ఏ. లును గూడ రిక్షాలను లాగుచు జీవించుచున్నారు. ఇతడుతన వైద్యశాలలోనికి అక్రమముగా ప్రవేశించెనని ఒక డాక్టరు ఇతనిపైని ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో కేసుపెట్టెను.

"నేను బి. ఏ. పరీక్షలో కృతార్థుడనైతిని గాని నాకెక్కడను ఉద్యోగము దొరకలేదు. అందువలన నేను రిక్షాలాగుచు జీవించుచున్నాను. మరిముగ్గురు పట్టభద్రులు బి. ఏ. లు గూడ నాతోనే రిక్షాలను లాగి జీవించుచున్నారు. "కార్మిక స్ఫూర్తి గౌరవప్రదము [డిగ్నిటీ ఆఫ్ లేబరు] అను శీర్షికతో నేనొక గ్రంథము వ్రాసి అచ్చువేయించితిని. దానిని సర్ పి. సి. రాయిగారు మున్నగు విఖ్యాత శాస్త్రవేత్తలు పలువురు ప్రశంసించియున్నారు. దాని ప్రతిని డాక్టరుకు విక్రయించుటకు వెళ్లితిని. దానిని చదివి పిమ్మట కొనెదనని యితడు తెలుపగానే నాపుస్తకము నిచ్చితిని. దాని ఖరీదుకొరకు కొన్నిసార్లు వెళ్లినను ఏదోయొకవంక పెట్టి యితడునన్ను సాగనంపుచుండెను. కడపటిసారి నేను వెళ్లినప్పుడు యితడు నన్ను పోలీసువారికి వప్పచెప్పెను." అని సతీశ చంద్రరాయిగారు కోర్టులో తెలిపెను. తానాపుస్తకమును పుచ్చుకొనలేదని డాక్టరు తెలిపెను. మేజిస్ట్రేటు రాయిగారిని మందలించి వదలివేసిరి.

మహాత్ముని ఆరోగ్యము

జూను ౯ వ తేది మహాత్ముని తూకము ముందురోజు కన్న ఒకపౌండు తగ్గెను. ఆరోజు పాలు, నారింజరసము మాత్రమే మహాత్ముడు పుచ్చుకొనెను. మేకపాలను ముందురోజుకంటె ఎక్కువ తీసికొనెను. దగ్గుకొంచెము వైద్యులు ఏ చిక్కుగాని లేదనియు పాలు కొంచెమెక్కువ త్రాగుటవల్ల బరువు హెచ్చునదనియు చెప్పిరి. ఈ సాయంత్రము సెటులిఖర ఓల్ వి. యస్. శాస్త్రిగారు మహాత్ముని దర్శించి పావుగంటసేపుగా సంభాషించిరి. వారొకవేడి కొంచెము జ్వరము వల్ల పండుకొనియుండెను.

జూను ౧౦ వ తేది గాంధిగారిని డాక్టరు ఏ. ఇ. ఎమ్ అయ్యరుగారు పరీక్షించిరి. వారి ఆరోగ్యము క్రమవృద్ధిని చెందుచున్నదనియు విశ్రాంతి పుచ్చుకొనవలె మనసుకూడ నియు చెప్పిరి. మహాత్మునిబరువు ఈరోజుకూడ ౯౭ పౌండ్లుగానే యుండెను. ఈసాయంత్రము పట్నము త్వరితముగ యొక్క మేనేజరగు నారాయణదాసు గాంధిగారు ఆశ్రమవాసులగు కొందరు స్త్రీలతోటి వచ్చి మహాత్ముని దర్శించిరి.

జూను ౧౧ వ తేది మహాత్ముని బరువు ౯౭౹ పౌండ్లయ్యెను. పడకమీదనుండి కదలలేక పోయినను గాంధిగారి క్రమముగా బాగగుచున్నది.

జూను ౧౩ వ తేది డాక్టరు పురుషోత్తమ పటేలుగారు గాంధిమహాత్ముని పరీక్షించి వారి ఆరోగ్యాభివృద్ధి చాలమందముగా నున్నదనియు, బరువు ౯౭౹ పౌండ్లున్నదనియు చెప్పిరి.

జూను ౧౪ వ తేదినాడు మహాత్ముని ఒక వైద్యసంఘము పరీక్షించును. అందు వారిని ఉపవాస కాలములో పరీక్షించినవారుందురు. పరీక్షానంతరము మహాత్ముడు వెంటనే రాజకీయ చర్చలలో పాల్గొనగలడా యనునది నిర్ణయింపబడును.

స్థానిక వార్తలు

సనాతనాందోళనము

రెండుమూడు రోజులలో సనాతన ధర్మసభ పక్షమున పండిత్ దామోదరభోషగారు జిల్లాలలో ప్రచారము ప్రారంభించెదరు

రెండవ మార్కెట్టు కట్టుట

సర్ యం విశ్వేశ్వరయ్యగారి సూచన ననుసరించి నిజాంషాహిరోడ్డులో సాలార్‌ఖాను గుజ్జపురాల దగ్గరనేగాక బేగంబజారులోకూడ ఒక మార్కెట్టు కట్టుట ప్రారంభింపబడినది. దీనికి రు ౫౦౦౦౦ లు పట్టును.

రాకపోకలు

మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదర్‌గారు పూనానుండి జూను ౧౦ వ తేది ఉదయమువచ్చిరి.

మౌలానా ఖ్వాజాహసన్ నిజామిగారు జూను ౧౦ వ తేది సాయంత్రము ఢిల్లీకి ప్రయాణమైరి.

బెంగళూరునుండి నవాబ్ బసలత్ జా బహదర్ గారు జూను ౧౦ వతేది ఉదయమువచ్చిరి.

ఉద్యోగము పొడిగింపబడినది

ఉస్మానియా ఆసుపత్రిలో ప్రొఫెసరగు ఆర్. డబ్ల్యు. హార్ట్ యం.బి.ఇ. గారి ఉద్యోగకాలము ఒకసంవత్సరము హెచ్చించుటకై మ. ఘ. వ. నిజాంప్రభువుగారు ఫర్మాను జారీచేసిరి.

జిల్లాలలో న్యాయస్థానములను తనిఖీ చేయుటకుగాను నెలకు రు ౨౦౦౦ ల జీతముగల ఇన్స్పెక్టరు జనరలు నొకనిని ఏర్పరుప దలచి మ. ఘ. వ. నిజాంప్రభువుగారు తగినమనిషినొకనిని పేర్కొనవలసినదిగ కోరినట్లును, అంతట ఉత్తరహిందూస్థానీయుని ఒకనిని పేర్కొనగా ప్రభువుగారు నిరాకరించినట్లును తెలియుచున్నది.

మీరు ముసాహిబాలిగారు పోలీసుశాఖ కార్యదర్శిగా నియమింప బడినందున వారి స్థానమున దివానీబాలాకోర్టు రెజిస్ట్రరుగా నియమింపబడిన అబుసయ్యద్ మీర్జాబాకర్ అలీఖాన్‌గారు జూను ౫ నాడు పనిగైకొనిరి.

పట్టణములో పోలీసులకు నివాసములను కట్టించుటకు మ. ఘ. వ. నిజాంగారు రు ౧౦,౩౦,౦౦౦ లను మంజూరుచేసినట్లు తెలియుచున్నది.

ప్రస్తుతము వైద్యశాఖాధికారులు పనిచేయుచున్న పూర్వపు ఉస్మానియా ఆస్పత్రి గృహము ఉస్మానియా వైద్యకళాశాలకై వదలివేయబడును. వైద్యశాఖప్రధాన కార్యాలయము నవాబ్ ఫయజాలిఖాన్ బహదర్ గారింటికి మార్చబడును.

౪గురి పౌండ్లరాయిపడి చచ్చుట

సికింద్రాబాదు సెయింటుఆన్స్ కాన్వెంటుకు చేరిన క్రొత్తమేడలు కట్టుచుండుటలో గత శుక్రవారము గొప్పప్రమాదము జరిగెను. పెద్దదగు కూలివాడు పనిచేయుచుండగా అతనిపై ౫ అడుగుల పొడవుగల్గి ౪౫౦ పౌండ్లబరువుగల రాయి ఒకటిపడెను. వెంటనే అతడుచచ్చెను. మరి ఐదుగురికి గాయములయ్యెను. గాయములైనవారు కే. ఇ. యం. ఆసుపత్రికి గొంపోబడిరి. ఇద్దరి గాయములు ప్రమాదకరమైనవిగ నుండుటచే ఆసుపత్రిలో చేర్చుకొనబడిరి. మిగిలినవారు వదలబడిరి. చనిపోయినవాడు క్రొత్తగా పెండ్లియై ఉద్యోగము సంపాదించుకొనుటకు వచ్చెనట.

రెసిడెన్సీ మార్పు సంతోషము

రెసిడెన్సీ బజారులను మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు ఇచ్చినందుకు సంతోషము తెల్పుటకై హైదరాబాదు శివంబా మలలోనుండు పార్కులో దర్బార్ ఖురీద్ బహదూర్ ట్రావెంకోర్ గారి అధ్యక్షత్వమున సభజేసిరి. ప్రభువుగారి దయకు తెలుపుటకై వచ్చిన జస్టిస్ ఖుర్షీద్ గారు ప్రభువుగారి దాతృత్వమును ప్రశంసించిరి. అంతట శిలేకదస్తా (పార్కువద్దను) నుండి కొన్ని గీతములు పాడబడిన పిమ్మట ప్రభువుగారి రేఖాచిత్రము కాళ్వతకనస్థాపనకై తీర్మానించి చేయబడెను.

సఫాయి కమిషనరుగారికి రెసిడెన్సీ పౌరుల విన్నపము

రెసిడెన్సీ బజారులలోని పౌరులు కొందరు సఫాయి కమిషనరుగారికి క్రింది విషయములుగల ఒక విన్నపము సమర్పించుకొనినట్లు తెలియుచున్నది.

(౧) రెసిడెన్సీ బజారుల కమిటీలో క్రొత్త సభ్యులను చేర్చుకొని దానిని నూతనముగ నిర్మింపవలసి యున్నది. రెసిడెన్సీబజారులు మ. ఘ. వ. నిజాంగారి కీయబడుటకు ముందు కమిటీసభ్యత్వము అదృష్టవంతులగు ఏకొలదిమంది చేతిలోనో యుండెను! దాని నిర్మాణము ఒక నిర్ణీత మార్గమును అనుసరించి యుండలేదు. ప్రజా సంస్థలు శుద్ధములుగ నుండి సామర్థ్యముతో పనిచేయుటకు వాటిసభ్యులు అప్పుడప్పుడు మారుచుండవలెను మరియొకటి యేమనగా రెసిడెన్సీబజారుల ప్రభుత్వము మారినపుడు దాని సఫాయీ కమిటీకూడ మారుట అవసరము.

(౨) రెసిడెన్సీ బజారులలో సఫాయిపన్ను హైదరాబాదులో నుండునంత తక్కువ చేయబడవలెను. హైదరాబాదులో సంవత్సరమునకు వచ్చు కిరాయిపై నూటికి ౫ పన్ను అగుచున్నది. రెసిడెన్సీ బజారులలో కిరాయ విలువపై విధింపబడు ప్రత్యేకపన్నుకంటె మించి నూటికి ౧౨½ వంతున పన్ను కట్టబడుచున్నది. రెసిడెన్సీ బజారులు మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము క్రిందికి వచ్చినపుడు హైదరాబాదులో ప్రత్యేకపన్ను రెసిడెన్సీ బజారులలో ఒకేరకము ఉండుట న్యాయబద్ధముకాదు.

(౩) రెసిడెన్సీ బజారు మునిసిపలు ఆఫీసు బషీరుబాగుకు మార్చబడునని వదంతి గలదు. అట్లు మార్చిన దానిని బాలికా పాఠశాల యుపయోగించుకొనునట్లు యుంచవలసినది. బాలికా పాఠశాలను క్లాసులకు సమీపమున నుండు రెసిడెన్సీ సెకండరీ స్కూలుండు భాగమునకు మార్చవలసినది. లేదా రెసిడెన్సీ బజారులోనే యుండుట కేర్పాటు చేయవలసినది.

మ. ఘ. వ. నిజాంగారు కోరిన ఋణము

జయప్రదముగా పూర్తియగుట

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారి మధ్య ప్రకటించిన నూటికి ౫½ వడ్డీఋణము ౭ రోజులలోనే పూర్తియగుటయేగాక అధికముగకూడ అయ్యెను. ఇట్లు జయప్రదముగ ఋణముగూర్చుటకు తోడ్పడిన వారినందరి నభినందించుచు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు ఈ క్రింది విధముగ ఒక ఫర్మానులో ఆజ్ఞాపించుచున్నారు:—

(౧) వి. యం. దత్తారు (అప్పుడు తాత్కాలిక ఆర్థిక కార్యదర్శి) గారికిని, అకౌంటెంటు జనరలగు మీర్జానస్రుల్లాఖాను బొరట్లాగారికిని, వారు ఋణమును జయప్రదముగ పూర్తిచేయించుటలో చూపిన శ్రద్ధకున్ను ఉత్సాహముకున్ను, ప్రభుత్వమువారి కృతజ్ఞతను దెలుపవలసినదని.

(౨) ప్రభుత్వమువారి కృతజ్ఞతను సహాయకార్యదర్శియగు సి. ఓ. తారాపర్వాల బి ఏ బి. యగుసి. సి. ఏ. ఐ. బి (లండను)గారు తాత్కాలిక కార్యదర్శి సెలవుపైగనుండ అతిసామర్థ్యముతోను, విసుగులేని పట్టుదలతోను ఋణప్రకటనను నిర్వహించి నందుకు వారికి తెల్పవలసినది మరియు ఈసేవ నభినందించుచు వారివిషయమున ప్రత్యేకముగా యక్స్ట్రాగ్రేడు హెచ్చుజీతమును ఈయవలసినది.

(౩) సదరు ఋణసందర్భమున చురుకుగా కావలసిన సమయమునకు ప్రోనోట్లను, యితరఫారములను ముద్రణసామానిని సిద్ధముచేసి యిచ్చినందుకు గవర్నమెంటు సెంట్రలుప్రెస్సు యొక్క సూపరింటెండెంటగు ఆర్. వేణుగోపాలుగారికి కృతజ్ఞత తెలుపవలసినది.

(౪) సెంట్రలుబ్యాంకు ఆఫ్ యిండియా లిమిటెడు యొక్క ఏజంటగు ఇ. థామసుగారు ఈసందర్భమున జేసిన అమూల్యసేవకై వారికి బంగారువాచి నొకదానిని బహుమానముగ నీయవలసినది.

(౫) ఋణమును చేర్చుటలో అమూల్యసేవలజేసిన సెంట్రలుబ్యాంకు ఆఫ్ యిండియా లిమిటెడు వారికిని గూడ ప్రభుత్వమువారి కృతజ్ఞతలను దెలుపవలసినది.

ఋణములో అధికభాగమును సెంట్రలు బ్యాంకు ఆఫ్ యిండియా లిమిటెడువారును వారి శాఖలును సమకూర్చెను.

అండమానులకు మరల ౩౦ మంది

ఇంతవరకు రాజమహేంద్రవరపు జైలులో నుంచబడిన కొంతమంది బెంగాలు డిటెన్యూలును మరికొందరును కలసి ౩౦ మంది రాజకీయఖైదీలు యస్. యస్. మహారాజా అనుస్టీమరులో అండమానులకు పంపబడుదురు. అండమానులకు నియమింపబడిన కర్నలు బౌర్కరుదొరగారు కూడ మదరాసుకు జూను ౧౧ వ తేది చేరిరి. సదరు రాజకీయ ఖైదీలతోనే దొరగారు ప్రయాణము చేసెదరని తెలియుచున్నది. లాహోరు కుట్రకేసులో ద్వీపాంతరవాస శిక్ష విధింపబడిన ముగ్గురు జూను ౧౦ వ తేది ఉదయము దట్టమైన పోలీసు బందోబస్తుతో కలకత్తా మెయిలులో మదరాసుకు తేబడిరి. వారును అండమానులకు పైజెప్పిన స్టీమరులోనే జూను ౧౭ వ తేది కొనిపోబడుదురట. వారిపేర్లు శివవర్మ, విజయసింహ, జయదేవకపూరు.

రాజమహేంద్రవరపు జైలునుండి సురేంద్రమోహన ఘోష్ అను బెంగాలీఖైదీ చికిత్సకై మదరాసుకు తేబడెను. అతడు పెనిటెన్షియరీ జైలులోనున్నాడు.

అండమాను ఖైదీల గతి అంతే

రాయబారులకు ప్రభుత్వ సమాధానము

అసెంబ్లీ సభ్యులు కొందరు జోషిగారి నాయకత్వమున రాయబారుల వర్గముగజేరి ఇండియా ప్రభుత్వమునందు హోము మెంబరగు సర్ హ్యారీ హెయిగుగారితో అండమాను ఖైదీలవిషయమై గావించిన చర్చ అన్ని వివరములతో హోం డిపార్టుమెంటువారి కమ్యూనికలో ప్రకటింపబడి యున్నది. చర్చయందు మిత్రగారును, జోషిగారును, థామస్ గారును గయాప్రసాదుగారును పాల్గొనిరి.

బెంగాలులోని తక్కినచోట్లలో విప్లవాందోళనోద్యమ సంబంధమున హింసాపూరితములగు కృత్యములు చేసినని కోర్టులలో రుజువుచేయబడిన నేరము కలవారే ఇప్పుడు అండమానులలో నిరాహారదీక్ష బూనినవారని, హెయిగుగారు జవాబిచ్చిరి. వీరిని వీరి రాష్ట్రములలోని, ముఖ్యముగా బెంగాలులోని, జైళ్లలో సరిగా గమనించుట అసాధ్యముగ కనబడినందున వీరు అండమానులకు పంపబడిరి. వారిని రాష్ట్రీయ కారాగారములలో నుంచినంతకాలము వారికి వారితో కుట్రదారులతో ఉత్తరప్రత్యుత్తరములు జరుగు ప్రమాదము తప్పను. అట్టి ఉత్తరప్రత్యుత్తరములను పూర్తిగా ఆపివేయుటగూడా అసాధ్యము ఇంకొకటి ఏమనగా వారు జైళ్లలోనుండి తప్పించుకొనవచ్చును కొన్ని సందర్భములలో తప్పించుకొనిరిగూడ. కనపటివిషయ మేమనగా జైలువిధులయందు ఆఖైదీల కర్తవ్యము తక్కువఖైదీల విశ్వేయతను పాడుచేయుచున్నది ఇందు కుదాహరణము. బెళ్లారి జైలులో అధికారుల బెదిరించియుండి చనిపోయిన మహావీరప్రసాదు అను ఖైదీ మహోపద్రవకరముగు దొమ్మికి పురికొల్పియుండెను

ప్రస్తుతము చర్చలోనున్న ఖైదీలు తమకు కొన్ని లోపములు గలవని వాటికై కోపము చూపుటకై నిరాహారదీక్ష బూనిరి. అయితే ఖైదీలు తమకోరికలను బలవంతముగ జైలు అధికారులచే తీర్పించుకొనుటయును, జైలువిధులను భంగము చేయుటయును ఆలోచనములను సాధనములను జేసికొనిరి. హెయిగుగారు చెప్పినట్లు ఖైదీల మాటకు ఒప్పుకొనుటవల్ల నిరాహారదీక్ష మానవచ్చుననుటకు సందియము లేదు. అయితే ఇందువల్ల భవిష్యత్తులో వీరు తమకోరికలను తీర్పించుకొనుటకు ఇట్టి నిరాహారదీక్ష పూనుటకు ప్రోత్సహింపబడినవారగుదురు.

వైద్య సంబంధములగు ఏర్పాటులను గూర్చి మాట్లాడుచు హెయిగుగారు నిరాహారదీక్షవలన ౫౦ మంది ఖైదీలకు కలిగిన శ్రమను పోర్టులని అధికారులు సందర్భములో చక్కగ ప్రవర్తించిరని నుడివెను. ఈ నిరాహారదీక్ష ముగియుమార్గము కనబడనందున సర్కారువారు కర్నలు బార్కరుగారిని అభివృద్ధి విషయమున ఏమైన చేయుటకు వీలగునో కనుగొనగలందులకై పంపినారు. నిరాహారదీక్ష బూనినవారిలో కొంతమందికి ఇన్ఫ్లుయెంజా వచ్చెను. అయినను యిప్పుడిప్పుడే తెలిసినవార్తలవల్ల యిప్పుడు అట్టివారు యిద్దరు మాత్రమే గలరనియు, వారిద్దరికి బాగున్నదనియు, నిరాహారదీక్ష బూనినవారిలో తక్కినవారికి కూడ బాగున్నదనియు తెలియుచున్నది.

రికార్డులలో తెలుపబడియున్నట్లు ఖైదీల బరువులను బట్టి చూచినయెడల రాయబారులు ఖైదీల కిచ్చు ఆహారము చాలినంతకాదని చెప్పినమాటలో సత్యమేమియు కనబడుట లేదని హెయిగుగారనిరి.

బలహీనమైన స్థితిలో బలవంతమైన భోజనమును బలాత్కారముగా నిరాకరించుటవలననే మహావీరసింగు మరణింపవలసివచ్చెను. న్యూమోనియావలన చచ్చినవారిద్దరిలోను ఒకరుమాత్రము సహజకారణముల వలననే చచ్చిరి; ఎట్లనగా అతడు అన్నముపెట్టినపుడు ఎదురుతిరుగలేదు, నిరాహారదీక్ష ప్రారంభించుటకు ముందే అతనికి న్యూమోనియాబీజము ఆవహించెననియు ప్రారంభమవుటికి అదివృద్ధి యయ్యెననియు వైద్యులు తలచుచున్నారు. ఖైదీల ప్రాణసంరక్షణార్థము వైద్యాధికారులు చేయదగినదంతయు చేసిరని భారత వైద్యశాఖాధికారి డైరెక్టరు జనరలుగారు తలచుచున్నారు.

ప్రభుత్వమువారు నిరాహారదీక్షను అంతమునకు తేజాచునపుడు దీక్షబూనిన ఖైదీలపేర్ల ప్రకటనము మంచిదికాదనుకొనవలన వారిపేర్లు ప్రభుత్వమువారిచే ప్రకటింపబడలేదనియు, అయినను ఏఖైదీయొక్క స్థితిగాని చిక్కు కలిగించునపుడు దానివిషయమై ఆఖైదీ బంధువులకు తెలుపు విషయమును ప్రభుత్వము వారు అనుకూలముగ ఆలోచింపగలరనియు హెయిగుగారు నచ్చజెప్పిరి.

సమాధానమును ముగించుచు హోంమెంబరుగారు సెల్యులారుజైలు మూయబడలేదనియు జైలు కమిటీవారి సిఫారసు ననుసరించి తెరువబడిరేమి యున్నదనియు చెప్పిరి.

ప్రపంచార్థిక మహాసభ

జూను ౧౨ వ తేది ప్రపంచార్థిక మహాసభను జార్జి సార్వభౌముడు ప్రారంభించెను. వారి ప్రారంభోపన్యాసానంతరము మహాసభాధ్యక్షుడగు మెక్డొనల్డుగారు స్వాగతోపన్యాసమిచ్చిరి. మెక్డొనల్డుగారి కోరికపై పోర్చుగల్, ఈజిప్టు, వెనిజులా డెలిగేట్లు డెలిగేట్ల ఆనవాళ్లను సరిజూచుటకై కమిటీగ నియమింపబడిరి. అర్జెంటైను, చైనా, జెకోస్లావేకియా, ఫ్రాన్సు, జర్మని, బ్రిటను, హంగరీ, ఇటలీ, జపాను, మెక్సికో, హాలెండు, స్పెయిను, స్వీడను, అమెరికా, రష్యా కనడా—వీటి ప్రతినిధులతో కూడిన బ్యూరోయొకటి మెక్డొనల్డుగారి సూచనపై ఏర్పాటుచేయబడెను. ఈ బ్యూరోవల్ల విషయమునను అర్థికవిషయానమ్ము ప్రత్యేకముగ నొక్కొక కమిషనునేర్పరచుటకు నిశ్చయించెను.

మరల జూను ౧౩ వ తేది ౧౦½ గంటకు మహాసభ కూడెను. మొదట మెక్డొనల్డుగారు సాధారణచర్చ మూడు, కోజులలో ముగియునట్లు బ్యూరోచే నిర్ణయింపబడినందున ప్రతి డెలిగేటును ౧౫ నిమిషములకు పైగా భాషింపరాదని చెప్పిరి.

మొదట డెలాడియరు (ఫ్రాన్సు) గారు మాట్లాడిరి. తర్వాత వరుసగా ఇటలీ, దక్షిణాఫ్రికా జపాను, పెరుగ్వే దేశముల ప్రతినిధులు ప్రపంచార్థిక స్థితి బాగుచేయుటకు తమతమ సూచనలను జేసిరి.

మధ్యాహ్నము సమావేశములో అంతర్జాతీయ కార్మిక కార్యాలయముయొక్క గవర్నింగుబాడీకి అధ్యక్షులగు సర్ అటుల్ ఛటర్జీగారు మరియిద్దరు డెలిగేట్లతో కూడి అంతర్జాతీయ కార్మిక మహాసభ (జెనీవా) వారొనరించిన నిరుద్యోగ విషయమును తీర్మానమును చూపిరి. మెక్డొనల్డుగారు దానిని తగిన కమిటీని ఏర్పరచినపుడు దానికి చూపవలసిన దనిరి. పోలండు, క్యూబా, బల్గేరియా ప్రతినిధులు మాటలాడిన పిమ్మట సభ చాలించబడెను.

అని యిటీవల ప్రాంతీయ ఒక్క మున్సిపాలిటీ పాలిటీ కేవలము కలము పోటువలననే హరిజనులకిన్ని సౌకర్యములను కలిగింప గలిగినప్పుడు యితర మునిసిపలు సంఘములుగూడ హరిజనుల కిట్టి సౌకర్యములను కలిగింపక పోవుటకు కారణములు వారికి కట్టి బుద్ధి పుట్టక పోవుటయేగాని వారికి హరిజనులపై శనికరము లేకపోవుటకాదు. వ్యక్తి సంఘములు నేడు యేమి చేయుచున్నను, రేపు ఆచరింతురు. మునిసిపలు సంఘములట్టివిగావు అవిస్థిరమైనవిగాన ఆసంఘములు వారొకసారి పనిపి ప్రారంభించిననది యెల్లకాలము జరుగుచునే యుండును. "[illegible] సేవలో మిక్కిలి కష్టముతోను [illegible] గూడిన పవిత్రతను హరిజనులే [illegible] వారు మన సోదరులే [illegible] [illegible] సౌకర్యములు [illegible] [illegible]" [illegible] ముస్సపాలిటీలు గ్రహించగలిగినచో నెంత [illegible] [illegible] గలరు

(హరిజన)

(ఆంధ్ర పత్రికనుండి)

ఇండియా బ్రిటనులకు జపాను ప్రతిక్రియ

సుంకము [illegible] హెచ్చు [illegible] వలన క్రోధము

ప్రపంచ [illegible] [illegible] భాగము [illegible] స్వాధీన పరచుకొని [illegible] ఆభాగములోనికి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జపాను [illegible] [illegible] అవసరము వచ్చినదియు జపాను [illegible] ఒక [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఆదేప్రకారము జపాను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నిశ్చయించెను. [illegible] [illegible] ఇండియాదేశపు [illegible] [illegible] [illegible].

ఇది యిట్లుండగ జపాను [illegible] [illegible] [illegible] సుంకముల [illegible] [illegible] [illegible] జపాను [illegible] [illegible] ఇండియాలో జపాను [illegible] [illegible], సుంకములు హెచ్చింపబడెను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జపానువారు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] బ్రిటిషు సామ్రాజ్యము [illegible] దేశమునకు [illegible] వస్తువులన్నింటిపైనను జపాను [illegible] సుంకములను [illegible] ఆలోచించుచున్నట్లు, యిండియా దేశపు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దేశముల [illegible] [illegible] [illegible] ఇండియా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తెలియుచున్నది జపాను [illegible] [illegible] [illegible] బహిష్కరించి [illegible] [illegible] [illegible] నిశ్చయించిరి

దేశీయ సంస్థానములు:—

ఆల్వారు రాజుగారి అంత్యసందేశము

ఆల్వారు మహారాజాగారు యూరపునకు పోవుటకుముం దొకప్రకటన జేసిరి. "నేను [illegible] లో తెల్పియుండిన నా యుద్దేశ్యము ననుసరించి నాఆరోగ్యమును బాగుచేసికొనుట కును విశ్రాంతికిని ఇంగ్లండునకు పోవుచున్నాను. నేను యిండి యాకు మరలి వచ్చుటనుగూర్చి [illegible] లేదు. మిగత విషయము కొంతవరకు [illegible] యున్నది. ఈమధ్య జరిగిన విషయములనుగూర్చి చెప్పుటకు నాకు యిష్టము లేదు. అన్ని [illegible] [illegible] [illegible] తెలుపబడినది. ఆతెల్పిన వారందరికి కృతజ్ఞతను [illegible] [illegible] కోరికగలదు. కాని ప్రత్యేకముగ ఒక్కొక్కరికి [illegible] తెలుపజాలను. పోయిన నెలలో కొంతకాలము [illegible] [illegible] [illegible] [illegible]. అయినను నాప్రజల [illegible] [illegible] భగవంతుని ప్రార్థించెదను. [illegible] [illegible] నా ప్రజలను కలసికొని సంతసించు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చున్నాను."

ఆల్వారు మహారాజాగారు [illegible] [illegible] అనుచరులతో గూడి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యిదను. [illegible] [illegible] కొంతకాలము లం డను హైడ్ పార్కు [illegible] [illegible].

ఆల్వారు మహారాజు విచారము

ఫోటోలు యివ్వను సుచించరు.

బొంబాయిలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] స్థాయి [illegible]. ఆల్వారు మహారాజా గారు యూరపునకు పోవుటకుముందే వారి సంస్థాన విషయము [illegible] [illegible] [illegible] [illegible] తెలియుచున్నది. [illegible] [illegible] [illegible] విషయము [illegible]. చిన్న సంస్థానములను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మహారాజాగారు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]—[illegible] [illegible] మహారాజాగారు [illegible] మహారాజాగారు బికనేరు మహారాజాగారు వెంకటాను రాజాసాహెబ్ డోంగర్పూరు, [illegible]—మహారాజాలు రానలసియున్నది. అల్వారు మహారాజాగారు [illegible] [illegible] బొంబాయికి వచ్చి నారు.

ఆల్వారు మహారాజాగారికి మిత్రులును [illegible] బొంబాయి సెంట్రలుస్టేషనులో స్వాగతమిచ్చిరి. [illegible] [illegible] ప్రెస్సు ప్రతినిధి దర్శింపగా, మహారాజాగారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడ నిష్టము లేదనియు, తన ఫోటోలను తీసికొనవలదనియు చెప్పిరి.

ఆల్వారులో హిందువుల అరెస్టు

హిందూ మహాసభ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సంస్థానమందు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] హిందూ మహాసభ [illegible] [illegible] [illegible] ఆల్వారులో అరెస్టు [illegible] తెలిసినది.

ముల్కీలకు ముందు ఉద్యోగము

ఘ. వ. జంపాహెబుగారి హుకుం

[illegible] జాంసాహెబు శ్రీ దిగ్విజయసింగు ప్రభువుగారు [illegible] [illegible] ఒక హెచ్చరికను [illegible] సంస్థానపు [illegible] ప్రకటించిరి. సంస్థానమందు అన్ని ప్రభుత్వశాఖలలోను ఖాళీలేర్పడినప్పుడు ముందుగా సంస్థాన ప్రజల [illegible] [illegible] [illegible] తెల్పుచున్నది. [illegible] [illegible] ఉద్యోగములకు [illegible] [illegible] [illegible] ముందుగా ప్రభువుగారి అనుమతి పొందవలెను. అయినను [illegible] [illegible] [illegible] ఉద్యోగములకు గ్రహించవలెనని [illegible] [illegible] శాసింపబడినది.

అస్పృశ్యతా నిర్మూలించుతీర్మానము

[illegible] [illegible] సభలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తీర్మానమును ఉపపాదించగా ముస్లిము ప్రతినిధులు [illegible] [illegible] మంది అనుకూలురై దానిని ఆమోదించిరి.

గ్రంథాలయ ప్రశంస

జలాపురపు గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవసభ

(ప్రత్యేక విలేఖరి)

అలంపూరు తాలూకాలోనేరిన జల్లాపురమను గ్రామమున శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఆంధ్రభాషా గ్రంథాలయమను పేర నొక పుస్తక భాండాగారము అంగీరస నామ సంవత్సర ఆశ్వీజ శు॥ గురువారము స్థాపింపబడి. శ్రీముఖ నామ సంవత్సర జ్యేష్ఠ శు॥ నాడు ప్రథమ వార్షికోత్సవసభ శ్రీయుత కిషన్ రావు హైకోర్టు వకీలు రాయచూరు గారి యధ్యక్షతయందు జయప్రదముగా జరిగెను. ఈ గ్రంథాలయము శ్రీయుత కోటిమాను పుల్లారెడ్డిగారి యాధిపత్యమున స్థాపింపబడిన యీ కొలది దినములలోనే యీ గ్రంథాలయమునందు నన్నూరు గ్రంథములు అంగడిలో సుమారు అర్ధముకైబడి మరికొన్ని గ్రంథములు చేర్పబడియున్నవి.

సభ జ్యేష్ఠ శు॥ అనగా 24 వ తేది తారీఖు మధ్యాహ్నము మూడున్నర గంటలకు సమావేశమాయెను. చుట్టుపట్టు గ్రామవాసులేగాక తాలూకా జిల్లా న్యాయవాదులుకూడ పెక్కండ్రు చేరియుండిరి. రాయచూరునుండి శ్రీయుత కిషన్ రావుగారితో సహా శ్రీయుతులు అచ్యుతాచారి, శ్యామరావు గారలుకూడ విచ్చేసియుండిరి. అలంపూరునుండి పోలీసు అమీనుగారును వకీలు ఇవరా [illegible] గార్లు వచ్చియుండిరి. నీకంఠ రెడ్డి సభికుల యభ్యర్థనమువలన శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డి హైకోర్టు వకీలు హైదరాబాదు వారు కూడ విచ్చేసియుండిరి.

గ్రంథాలయ అధ్యక్షుడగు శ్రీయుత కొమ్మారు పుల్లారెడ్డిగారు శ్రీయుత కిషన్ రావుగారిని సభాధ్యక్షునిగ నెన్నుకొనినతోడనే గొట్టుముక్కల సీతారామశాస్త్రిగారు వేదాశీర్వాదపూర్వకమైన స్వాగతపద్యములు చదువబడెను. తరువాత కార్యదర్శిగారిచే గ్రంథాలయపు నివేదిక చదువబడెను.

తర్వాత గ్రంథాలయముపై శ్రీయుత అచ్యుతాచారి వకీలుగారు ఉపన్యాసమును ప్రారంభించిరి. మానవునకు ప్రథమావసరము విద్యయని చెప్పుచు వారితర్వాత అనుభవము న్నూ పూర్వచరిత్రములను అధ్యయనము చేసినవారిని. సర్ [illegible] మెట్కాఫ్ గారు మొదలిడిన వార్తాపత్రికల ప్రపంచమును గొప్ప యుపకారము చేసినదని నుడివిరి. పల్లెలలోని ప్రజలలో చాలీచాలని చిన్న చిన్న గ్రంథాలయములను లైబ్రరీ గ్రంథాలయములకూడ యుజెనీ వారికంతె తాకిడిగలదని వారి యభిప్రాయము. నేలంగుమ గ్రంథాలయములు మన కర్తవ్యమని మనుచు ముగించిరి.

తర్వాత శ్రీయుత శ్యామరావు వకీలుగారుకూడ గ్రంథాలయ లాభముల చెప్పుచు గాంధీజీచే తెలియని రైతు ప్రజలకై గ్రంథాలయముల స్థాపన యావశ్యకమని నొక్కి చెప్పిరి.

శ్రీయుత లక్ష్మీకాంత రెడ్డిగారుకూడ బాగుగా వ్రాసికొని తెచ్చిన యుపన్యాసమును చక్కగా చదివిరి. వారి తరువాత యుపన్యాసకులు శ్రీయుత ప్రతాపరెడ్డిగారై యుండిరి. వారి యుపన్యాసములు వినినవారికి యెక్కువ తెలుప నవసరము లేదు. వారు సుమారు గంటసేపు మాట్లాడుచు సభికుల యత్యానందభరితుల జేసిరి.

వారు అతిరసవంతముగా ప్రారంభించిరి. పుస్తక ఆల్మారీయను ఎల్లమ్మ దేవత యుండెనని కొన్ని దినముల క్రితము మన గ్రామవాసులు విలోపములేక యని యెరుగరు. "విద్యావిహీనః పశుః" అని భర్తృహరి చెప్పినట్లు విద్యలేని వాడు ఒక పశువనియే యుపన్యాసకులు చెప్పిరి. ఇంగ్లాండు మొదలగు దేశములు పాటేస్తున్న దినదినమునకు యుద్ధభయముల నెట్లు పోల్చియున్నవో అట్లే ప్రజలకు విద్యనేర్పుటయందు వారి పోటీ చూపవలెనని చెప్పిరి. విద్యపై యుపోద్ఘాతమును వారు చాలించుచు గ్రంథాలయములపై యభిప్రాయముల నివ్వ ప్రారంభించిరి. సంచారముచేయుట వలనే పూర్వులు జ్ఞానమును సంపాదించుచుండిరి. కాని ప్రస్తుతకాలమున వార్తాపత్రికలవల్లనే అన్ని సంగతులు తెలుసుకొనవచ్చునని. దీనికి పురాణాధారముగ "వార్తయందు జగము వర్తిల్లుచుండు" నని భారతములోని వాక్యమును చూపిరి. దొంగలు మింగిన యూరు సెలలకు కుక్కలు మొరిగినట్లు గ్రామవాసులకుగూడ విషయమంతెయునని, ధర్మము చేయాలంటే ఒక్కొక్క కాలుపై నడుచుచున్నందున విద్యప్రతిమనుజునికి యవసరము. అట్టి విద్యకు మూలము గ్రంథము. గ్రంథమునకు తోడు గ్రంథాలయము. వాటిల్లో రామస్వామి కంపెనీ వారి పుస్తకము లెన్నియున్నను అవి పఠనమునకు గ్రంథాలయమునకె అనుకూలము గావు. ఇట్టి గ్రంథాలయములలో వార్తాపత్రికలు ఉండవలెనని వారు నొక్కి చెప్పిరి. వారు గ్రంథాలయ ప్రాముఖ్యతను గూర్చి పాశ్చాత్యులలో బహుజనుల గ్రంథాలయములను చూపిరి. సేకరించిన పుస్తకములచే కూర్చబడిన యీ గ్రంథాలయము మిక్కిలి ప్రజల కోర్కెలు తీర్చుచున్న ప్రజల కౌతుకము కలిగించును. బాపూజీగారి ఇంటి ప్రవేశించినపుడు సంతోషపడినవారు స్వర్గమునకు చేరియున్నదని.

స్త్రీవిద్యకు ప్రాముఖ్యత నొసంగుచు ఉపన్యాసకులు నెపోలియను గారు నుడివిన నీతి బోధించిరి. కనుక నది ఈ యిరువది సంవత్సరముల కొరకు తల్లి తొలి గురువు తల్లి గన్నప్పుడే నేర్పిన కలదను. అంతేకాక కొడుకు గర్భములో నున్నప్పుడే తల్లిగుణములు నేర్చును. కావున తల్లిగర్భములోనే నారదుని ఉపదేశమును గ్రహించి ప్రహ్లాదుని తండ్రి విద్యను గ్రహించిన అభిమన్యుని పురాణ నిదర్శనములుగా చూపబడెను.

"తొలిమగుడు చెయ్యి ప్రపంచము నేలించుచున్నది" అని నెపోలియను గారి పలుకు వారు ప్రబోధించిరి.

మన ప్రభుత్వమువారు కొన్ని లక్షలు వెచ్చించినను మన రాష్ట్రమున నూటికి నాలుగున్నరకంటె చదువుకున్నవారు లేరు. ఈకష్టము పూర్తిగా ప్రభుత్వముదే గాక మనదిగూడ చాల కలదని, ఇతరదేశముల కాన్ఫరెన్సులు అక్షరాస్యతను గూర్చిన నిర్బంధ విద్యనేర్పుటయందు యెంతో శ్రద్ధ వహించుచున్నారు. గాడిదమానవులేగాక పత్రికలు సంగతులు తెలుసుకొనుటకు గ్రంథాలయములు ప్రతి పట్టణమందు పాఠకులు బలమునకు తోడ్పడును. మనదేశము యుద్ధమునకు తెలియని దుస్థితి యనుభవించుచున్నది. విద్యనాశ్యమందు గొప్పది, కొత్తగ దీని యభివృద్ధికై గ్రంథాలయము లవసరము సుమి. అమెరికాలో ప్రతిపల్లెయందు గ్రంథాలయమున్నది, మనకు తాలూకాకొక గ్రంథాలయమైనను లేకపోవుట చాలా శోచనీయము. మనదేశ ముఖ్యోద్దేశము. అది పాటుపడుటకు కొన్ని మొదలగువారు బాల్యమునే యొంటరి యభ్యసనము వచ్చినవారిని ఇంటికోరికలను దమ్మిడీకూడ యివ్వ నిశ్చయించరు. కావున మనమింకా స్వతంత్ర వైరాగ్యమును వదలలేదు.

గ్రంథాలయాభివృద్ధికై బాంకి ముఖ్యము. బరోడా మహారాజుగారి ప్రభుత్వమువారు రాష్ట్రమునకు నిర్వహించిన (Circulatingorf travelling Librar ies) పద్ధతి యుత్కృష్టమైనది కొచ్చిలో నూటికి నూరిది 1 స్త్రీలు విద్యావంతులుకలరు. అభివృద్ధ (Onda in Bombay) సంస్థానములో 3 లక్షల ఆదాయములో గ్రంథాలయ విద్యకై ఖర్చుపెట్టుచున్నారు. కావున మన మిట మన ప్రభుత్వము వారును వీటి పద్ధతుల నవలంబింపవలెను.

గ్రంథాలయములలో గ్రంథపఠనముకై మనము చూడదగినవి ఉత్కృష్టగ్రంథములు కొలదిదైనను చాలును విద్యాభివృద్ధికై పెద్దవారికొరకు రాత్రిబడులు యేర్పాటు చేయవలెను. గ్రామ ప్రజల ఆర్థికస్థితి చక్కగా చేయవలెను. ఇట్టి అనేక సామెతలతో అతిరసవంతముగా సభికుల శ్రద్ధకు పాత్రులైన ప్రతాపరెడ్డిగారు ఉపన్యాసము ముగించిరి.

గ్రామస్థుల సంధ్యావందనము నకును మహాత్ముల పాటలను పాడుట వేళయైనందున సాయంకాలము ఒకగంట వరకు అధ్యక్షుల భిక్షల కరగంట విరామ మొసంగిరి. సభ తిరిగి సమావేశమైన తర్వాతనే శ్రీయుత లింగయ్యశాస్త్రి కోటగారు హిందూ విజ్ఞానముపై వ్రాసిరి. వీరు సంస్కృతములో పండితులని తెలిసినవారు. ఆధునిక గ్రంథముల విమర్శించుచు కొన్ని అనుపద్యములగూడ వివరించి చెప్పిరి. తరువాత శ్రీయుతులు శ్యామరావు సురవరము రంగారెడ్డి శంకరయ్య మొదలగువారుకూడ ఉపన్యసించిరి.

అధ్యక్షునిగారి మాసయొక్క తెలుపవలసినదేమన వీరు రాయచూరు ప్రసిద్ధహైకోర్టు న్యాయవాది. అలంపూరు తాలూకాకు స్థిరపడినను గలవారు. వీరు ప్రతాపరెడ్డిగారి నామోదించుచు అనేకమైన అనుగ్రహవిషయములు చెప్పిరి. కాలవైపరీత్యముచే చెవియందు కలము రొమ్ముపైకి వచ్చినదని, దానికి కారణముల సూచించిరి. కలము చెవినుండిన అన్ని పనులకు వేదికలోకమంతయు, రొమ్ముపైకి వచ్చుటచే పనికలములోనుండి నిగిరిపోయినదనియు చెప్పిరి. ఏపనినైనను ప్రారంభించిన పిదప యంత్యమునకు తెచ్చుటయే గొప్పతనమనిరి. గ్రంథాలయము బుద్ధికి స్థానము. విశ్వాస పాలనమోత్సవ జ్ఞానమునకు గ్రంథాలయములు, ఇట్టి గ్రంథాలయములు హిందూ దేశమునకు పూర్వమునుండియే వచ్చుచున్నవని తెల్పుచు ఉపన్యాసము ముగించిరి.

గ్రంథాలయాధ్యక్షులగు శ్రీయుత కొమ్మారు పుల్లారెడ్డిగారు హైదరాబాదు ప్రభువుగారికి అధ్యక్షులకును, సభకు విచ్చేసిన పెద్దలకును వందనము లర్పించిరి. శ్యామరావు నరసింహయ్యగారిని ఆమోదించినవెంటనే సభ సుమారు 8 గంటలకు ముగిసెను.

ఆస్వాంతు వెంటదేవాసు?

[illegible] మహారాజా గారి ఇండియా ప్రభుత్వమువారి సంస్థానమును కలకలపినది గంతరించినట్లు వారిని పత్రికయందు, డెయిలీ యెక్స్ప్రెస్ ఒకకథనమైన ప్రకటించినది. నవ్వుకుపాలనవిషయము తెలియదు తెల్పుబడినది. ఈమధ్య మహారాజాగారు కొంతకాలము అగారముచేసినట్లును అవసరముగా తెలియచేయగా ఆయన తప్పించుకొనిపోయి యూరపులో ప్రతినిధి విలియము గారి శరణుజొచ్చినట్లును పత్రిక తెల్పుచున్నది.

అయితే ఈకథ అసత్యమని అధికారు లనుచున్నారు ఆయనకు కొంతకాలమునుండి వదన సంస్థాన పరిపాలనము తృప్తికరముగ లేక యుండినను ప్రభుత్వపు అధికారులు ఆలోచనచేయు చున్నట్లు తెలియుచున్నది. ఇప్పుడు ఇండియా గవర్నమెంటు రాజు యొక్క కొన్ని ప్రశ్నలకు సమాధానము చెప్పినపుడు కొరకు గారి స్థానమున [illegible] అధికారి వారు అక్కడ సదరు ఎన్నుకొనుచున్నారు అప్పుడు దేశ మును మహారాజాగారితో మాట్లాడినది సంస్థానపాలనమును బాగుచేయు విషయమున తెలియజేయవలెను సంభాషణ పూర్తియగువరకు తేలదు ఈలోగా దేశము మహారాజాగారికి ఏమియుతెలియదు

గద్వాల మహారాణిగారి ప్రశంస

—

[బ్ర|| శ్రీ|| చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి శతావధానుల గారి షష్టిపూర్తి సందర్భమున, వారిశిష్యులును శతావధానులగు, బ్ర. శ్రీ. కాటూరి వేంకటేశ్వరరావుగారు శ్రీగద్వాల మహారాణిగారిని సందర్శించి సభయందు చెప్పిన పద్యములు. శ్రీమహారాణిగారు నూటపదియార్లొసగి సత్కరించియుండిరి.

శా. శ్రీదమ్మై నతరత్నకమ్మై సురసం
సేవ్యమ్మై జీమూత దా
యాద ప్రస్ఫుటనీలకాంతికలిత
మ్మై కేశపాశ్యాకన
ల్పోదారమ్మగు దివ్యతేజమది ని
న్నామ్రేడ్ పదారయాదిల
క్ష్మీదేవీ! గదవాలనామనగరీ
సింహాసనాధ్యాసినీ!

సీ. అతిపూతమయ్యె నే యాస్థానిశ్రుతి చతు
ష్టయపదక్రమజటాస్వరములొాలసి
కాణాదపాణి నీయాదిషట్ప్రస్థాన
ములమాఱుమ్రోగనే కొలువుసాల
కవిరాజకవన గంగాప్రవాహమ్మై ని
ష్నంచెనే యాస్థాన మంటపమున
[illegible] గాయకులగానమరింద
సోనశీకలగిట్టెనే యోలగమున

గీ. అద్భుతా[illegible]న శతావధాన
మే [illegible] మాగురులాచరించి
రట్టి గద్వాల [illegible] భాంతరమున
గాలిసెనియం[illegible] మనబుల్కులు జలించె.

మ. కలపెట్టెన్ సకలమ్ము జూచుటకు దీ
క్షకు బూని గద్వాల రా
ష్ట్రిలకుల్, తాతలు, తండ్రులు, సుతులు సెం
తే ప్రీతిదైవార భా ——
సిలగాదె! శ్రుతులున్, స్మృతుల్ గళలు నా
శీతాద్రిసేతు ప్రమా
స్థలి నిప్పంటికి బల్లవించుటలు, త
త్సాంప్రదాయమ్మి మిమ్మామ్మనుతేన్.

ఉ. వేదములన్న మార్గమగము
వెట్టుచు శాస్త్రముఖ ప్రసంగముల్
గాదనివీటిబుచ్చి కళ
లన్ గడకొత్తివిధర్మమూని భూ
మీదివిజుల్ నశించుదఱి
మేలుబళా! యిటువంటియార్య వి
ద్యావృతి గద్దవాల నృపు
లందె కదా విలసిల్లు దల్లిరో!

శా. సీతారామనృపాలు బిమ్మట నెవో
సిల్గుల్ జనింపంగ, న
య్యాతంకమ్మున కార్యభూమి చటులా
హంకారముల్ సల్పె, ని
పాతివ్రత్య బలమ్ము సర్వసుకళా
భాగ్యమ్మునన్ నిల్పెగా
దా! తల్లీ! గదవాల శేతమున భ
ద్రా[illegible] మొందియున్.

సీ. ఇలు[illegible] [illegible]సాశాలి
[illegible]గాల్పె మ కటాక్ష మిలచేటున

నిగమాధ్యయనపూతిమనువాక్కులశ్రావణ
పాతకుల్ నల్పు దీపవలయాలత
పశ్యవాక్కులు కవివరులు పదార్థాళి
నల్లెడి చల్పపండితులనీడ
దీపముల్ వెలిగించి ధరాపుణ్యమున్మరించు
నిల్లాంధ్రతేలపోత పిల్లగాలి

గీ. ఆర్యమతధర్మనిత్య సత్యాలవాల
మందుపవిరతయుష్మద్దయాపయః ప్ర
సారములకల్మి నీదువంశంపు మొలక
యనుదినము వర్ధమానమై యలరుగాత.

చం. తిరుపతివేంకటేశ కవి
ధీరుల శిష్యుడ, నాంధ్రభారతీ
పరిచిత నాట్యరంగమయి
వాసికి నెక్కిన యాడు వేల భూ
మరుల కొలమ్ము వాడను వి
శుద్ధయశోనిధి! యాదిలక్ష్మమాం
బరో! గురుకార్యధారినయి
వచ్చితి శ్రీకర దర్శనార్థమై.

గీ. ద్విజకులమ్ములు తననీడ విడిసి బ్రదుక
గద్దవాలాఖ్య సంస్థాన కల్పశాఖ
చల్లనై యెల్లవేళ వర్ధిల్లుగాత
యాదిలక్ష్మి మహాదేవి కగుత జయము.

—

లండను భారతీయ మహాసభ

—

సుభాసుబోసుగారి అధ్యక్షోపన్యాసము

—

లండనులో జూన్ ౧౦ వ తేదినాడు ప్రారంభింపబడిన భారత రాజకీయ మహాసభకు సుభాసుబోసుగారు వ్రాసిపంపిన అధ్యక్షోపన్యాసము చదువబడెను. బోసుగారికి ఇండియా ఆఫీసు నుండి పాసుపోర్టు ఒసగబడనందున వారు రాజాలరైరి.

బోసుగారి ఉపన్యాసమందు కాంగ్రేసు యొక్క గతనాయకత్వము కఠినముగా అధిక్షేపింపబడెను. రాజకీయవిషయములయందు పోరాడుటకు వారికి చాలినంత ఎదిరించుశక్తిగాని సామర్థ్యముగాని లేదు. ౧౯౩౧ లో చేసికొన్న ఢిల్లీఒడంబడిక పెద్ద పొరపాటు. యిగుచో ౧౯౩౩ మే నాడు లొంగుట మొట్టమొదటి దశపు ఉపద్రవము. చాలకష్టమైన సమయములో శాసనోల్లంఘనమును తాత్కాలికముగా నిలుపుటచే పోయిన ౧౩ సంవత్సరములలో దేశము చేసిన పనియు, అనుభవించిన కష్టములును, కావించిన త్యాగమును స్పష్టముగ వ్యర్థములు.

భవిష్యత్తునకు కాంగ్రేసు ఏమిపద్ధతి నవలంబింపవలెనను విషయమును బోసుగారు చర్చించుచు బ్రిటనుకును ఇండియాకును ఒడంబడిక అసాధ్యమనిరి. కారణమేమనగా ఒకరిక్షేమము మరియొకరి దానికి అనుకూలింపదు. కాబట్టి భారతీయులు అప్పుడప్పుడు ఒడంబడికలు చేసికొను తలపునే పూర్తిగా మానవలెను. అని బోసుగారు హెచ్చరించిరి. స్వాతంత్ర్యమును సంపాదించుటకు ఇప్పటికంటె గొప్పదగు ఉద్యమమును భారతీయులు ప్రారంభింపవలెను. ఈ ఉద్యమమునకు అందరిని ప్రబోధించి సిద్ధముచేయుటకు శాస్త్రీయ పద్ధతి అనుసరింప బడవలెను. వట్టి ఊహాలమీద ఆధారపడకూడదు.

'తెల్లకాగితము'ను విమర్శింపుచు బోసుగారు సంస్థానాధిపతులతో ఫెడరేషను సాధ్యము కానిదనియు, సాధ్యమైనను కోరదగినది కాదనియు, భారతీయ ప్రజలందరి ఫెడరేషనుకు ఒప్పుకొనుట కిష్టమున్నను శాసనసభలలో ప్రస్తుతపు అధికార ప్రతినిధులకు బదులు సంస్థానాధిపతులను చేర్చుకొనుట తన కిష్టముకాదనియు బోసుగారనిరి.

మహాసభలో లండను పార్లమెంటు కామన్సుసభ్యులగు మెక్సనుదొరగారు మాట్లాడుచు సుభాసుబోసుగారి యొక్కయు పటేలుగారి యొక్కయు సూచనను ప్రశంసించి ఇండిపెండెంటు లేబరుపార్టీవారు ఇదివరకు గాంధిగారికి తోడ్పడినట్లే యిప్పుడు ఈ యిరువురు నాయకులకుగూడ తోడ్పడగలరని చెప్పిరి.

—

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభము పొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను, బ్రిటిషిండియాయందును విరివిగా ప్రచారము చేయుచున్న ప్రకటనరేట్లు వివరములకు:— మేనేజరు. గోలకొండపత్రిక, హైదరాబాదు అనివ్రాయుడు.

కౌలు, ఖుబూలియతులు.

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలమగునట్లు, మంచి షర్తులు చేర్చి, అందమగు కాగితముపై ముద్రించబడినవి ౧౦౦ కి రు ౨ లు టపాఖర్చు లు ప్రత్యేకము

ప్రామిసరీనోట్లు

బలిష్ఠమగు కాగితమున ముద్రించ బడినవి. ౧౦౦ కి రు ౨ లు. టపా ఖర్చులువేరు.

మరిన్ని, ఇతర ముద్రణపనులు సిద్ధము చేయ బడును.

రసీదు ఫారములు, చెక్కుఫారములు, దరఖాస్తుఫారములు, టికటు బుక్కులు, అప్పుపత్రములు మొదలగునవి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును.

గోలకొండ ముద్రాక్షరశాల,
తూర్పుబజారు, హైదరాబాదు

G No N 45

Neg No. M. 2185



Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna Reddy